అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
గురువారం 15 జూన్ 2023

ఉష్ణోగ్రతలు

	గరిష్ఠ	కనిష్ఠ
నల్లగొండ	41.0	25.4
సూర్యాపేట	41.8	33.7
యాదాద్రిభువనగిరి	42.5	31.0

ఐటీ దాడులు బీజేపీ ప్రేరేపితమే

- ఎన్ని దాడులు చేసినా మేము ప్రజల పక్షమే : మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఐటీ దాడులుబీజేపీ ప్రభుత్వ ప్రేరేపితమేనని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం రాత్రి స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్ని దాడులు చేసినా తాము ప్రజలపక్షమేనన్నారు.దాడులతో ప్రతిపక్షాలను అణిచివేయాలనుకోవడం మూర్ఖత్వం అవుతుందన్నారు.బీఆర్ఎస్ నేతలది తెరిచిన పుస్తకమన్నారు.పార్టీలోకి రాకముందే వారికి వ్యాపారాలు ఉన్నాయన్నారు.వారి వారి వ్యాపారాలని వైట్‌పేపర్లేనన్నారు.లెక్క ప్రకారమే పన్నులు చెల్లిస్తున్నారని చెప్పారు. విచారణ సంస్థలను అడ్డం పెట్టుకుని దుర్మార్గంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.ఇటువంటి దాడులకు భయపడే ప్రసక్తేలేదని స్పష్టం చేశారు.



ప్రజారోగ్యంలో విప్లవాత్మకమైన మార్పులు

- యూరప్,అమెరికాలను మైమరిపిస్తున్న వైనం
- కోవిడ్ సమయంలో వైద్యరంగం సేవలు వెలకట్టలేనివి
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ప్రజారోగ్యంలో విప్లవాత్మకమైన మార్పులు సంభవించాయని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. యూరప్,అమెరికా వంటి అగ్ర రాజ్యాలను మరిపించే స్థాయికి తెలంగాణా వైద్యరంగం చేరుకుందని ఆయన వెల్లడించారు.ప్రజారోగ్యమే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ముఖ్యమని చెప్పారు.జిల్లాల పునర్విభజనతో ఏర్పడ్డ ప్రతి జిల్లాకేంద్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటు అందుకు నిదర్శనమన్నారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో బాగంగా బుధవారం స్థానిక మెడికల్ కళాశాల ప్రాంగణంలో జరిగిన ఆరోగ్యశాఖా దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజర య్యారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ప్రజల చెంతకు కార్పొరేట్ వైద్యం చేరిందన్నారు.తెలంగాణ వస్తే ఏమొచ్చిందని ఆడిగేటోడికి ఇదే సరైన సమాధానమన్నారు. మెడికల్ కళాశాలల ఏర్పాటు వైద్య రంగంలో సంచలనం సృష్టించాయన్నారు. అటువంటి మెడికల్ కళాశాలల ఏర్పాటుతో ఒక్క సూర్యాపేటలోనే 2014కు పూర్వం 100 పడకలు ఉండగా అవి ఇప్పుడు 450కు పెరిగాయన్నారు. అప్పుడు ఐసీయూ అంటేనే అర్థం తెలియని ప్రజలకు ఇప్పుడు ఏకంగా 50 పడకలు ఏర్పాటయ్యాయని వివరించారు. 2014కు పూర్వం కేవలం 95 జెనరల్ బెడ్స్ ఉండగా అవి ఇప్పుడు 350కి చేరడం వైద్యరంగంలో మార్పుకు సూచి అని చెప్పారు. అత్యవసర విభాగం అనేది 2014కు పూర్వం లేనే లేదని ఇప్పుడు ఒక్క సూర్యాపేట ఆస్పత్రిలో 10 బెడ్స్ ఏర్పాటు చెయ్యగా అప్పట్లో లేని ఎస్ఎన్‌సీయూ బెడ్స్ 20,ఎంసీహెచ్ బెడ్స్ 50 తో పాటు రెండు అంటే రెండే ఉన్న ఆపరేషన్ థియేటర్లను 9 కి పెంచడం అంటే అత్యవసర చికిత్సల కోసం వైద్య రంగంలో వచ్చిన మార్పు కాదా అని ఆయన పేర్కొన్నారు. అదే విదంగా ఔట్ పేషెంట్ల సంఖ్యను అప్పటికి ఇప్పటికి మారిన గణాంకవివరాలను ఆయన వెల్లడించారు.9ఏండ్ల వ్యవధిలో వైద్యరంగం కొత్తపుంతలు తొక్కతుందన డానికి దేశంలో ఎక్కడా లేని విధంగా కేసీఆర్ కిట్, కేసీఆర్ న్యూట్రిషన్ కిట్, ఆరోగ్య మహిళా పథకంలో 57 రకాల పరీక్షలు, కేసీఆర్ బీపీ,షుగర్ కిట్లు,పల్లె దవాఖాన,బస్తీ దవాఖానలు, వయోవృద్ధుల ఆశ్రమాలు దర్పణం పడుతుండగా బోధకాలు సోకిన వారికి ఫించన్ పథకం ప్రవేశపెట్టడం నిలువెత్తు నిదర్శనాలన్నారు.అందుకే తెలంగాణ అమలు పరుస్తుంది దేశం ఆచరిస్తుందనడానికి 9 ఏండ్ల వైద్యరంగంలో సంభవించిన మార్పులే తార్కాణమన్నారు.అందుకు తెలంగాణ డయాగ్నిస్టి హబ్‌ను సూర్యాపేటలో ప్రారంభించుకోవడం ముదాహమన్నారు. వైద్యకళాశాల ఏర్పాటు తో వైద్య రంగంలో మార్పులే కాదు గణనీయంగా వైద్యులు సిబ్బంది పెరిగిన విషయాన్ని విస్మరించ రదన్నారు.60 ఏళ్లలో మూడు మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తే 9 ఏండ్లలో 21 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసిన రికార్డ్ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సొంతమని కొనియాడారు.తద్వారా ఉపాధి ఉద్యోగ వకాశాలు పెరిగాయన్నారు. ఏకకాలంలో 1061 మందిని అసిస్టెంట్ ప్రొఫెసర్ల రిక్రూట్‌మెంట్ జరగడం వైద్యచరిత్రలోనే సరికొత్త రికార్డ్‌గా ఆయన అభివర్ణించారు. అవే మార్పులతో బస్తి నుండి పట్నం దాకా ఆధునిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు ఇతరత్రా మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో మాతా, శిశు మరణాలు గణనీయంగా పడిపోవడం పెద్దమార్పుగా చెప్పారు. కోవిడ్ సమయంలో వైద్యరంగం అందించిన సేవలు అందులో సూర్యాపేట సిబ్బంది అందించిన సహకారాన్ని ప్రశంసించారు. కేసీఆర్ కిట్ అమలులో ఆశావర్కర్ల పాత్ర అమోఘంగా చెప్పారు. డీఎంహెచ్ఓ కోటాచలం అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో రాజ్యసభసభ్యులు బడుగుల లింగయ్యయాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాండ్ల అన్నపూర్ణమ్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,మున్సిపల్ వైస్‌చైర్మెన్ కిశోర్, జెడ్పీ వైస్‌చైర్మెన్ వెంకటనారాయణగౌడ్,జెడ్పీటీసీలు భిక్షం,అనిత, ఎంపీపీ రవీందర్‌రెడ్డి,డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్షవర్ధన్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ శారద, సూపరింటెండెంట్ మురళీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

వ్యవసాయ కార్మికులకు, కనీస వేతనాలు అమలు చేస్తూ ఉచిత బీమా సౌకర్యం కనిపించాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ లోని అమరవీరుల భవన్లో జరిగిన వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గస్థాయి మండల అధ్యక్ష ,కార్యదర్శుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడుతూ 1948 కనీస వేతనాలు చట్ట ప్రకారం ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలు సామాజిక ఆర్థిక పరిస్థితులు ఆధారంగా కనీస వేతన చట్టాన్ని సవరించి అమలు చేయాలన్నారు. రెండేండ్లకు బదులు ఐదేండ్లకు మార్పు చేయటం జరిగిందని ఇది వ్యవసాయ కార్మికుల నోట్లో మట్టి కొట్టడం తప్ప మరొకటి కాదని వారి శ్రమను దోచుకోవడానికే ఉపయోగపడుతుందని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ నాటి నుండి 9ఏండ్ల కాలంలో వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు చట్టాన్ని సవరించి అమలు చేయలేదని ప్రస్తుత ధరలకనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించి వ్యవసాయ కార్మికులకు రోజు కూలి 600 రూపాయలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు .కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక పెట్రోల్ డీజిల్ వంటగ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని వీటిని కొని తినలేని పరిస్థితుల్లో వ్యవసాయ కార్మికులు జీవిస్తున్నారని తెలియజేశారు అర్థాకలితో వ్యవసాయ పేదలు బతుకుతున్నారని వారికి రోజు కూలి వేతనం పెరగటం లేదు పెంచాలని చిత్తశుద్ధి పేదలని ఆదుకోవాలని కనీస ఆలోచన కేంద్ర ప్రభుత్వానికి లేదని విమర్శించారు. సాధారణంగా వ్యవసాయ రంగంలో యంత్రాలు రావడంతో పని దినాలు తగ్గిపోయాయి సరళీకత ఆర్థిక విధానాల ప్రభావం వల్ల కూలి దోపిడీ తీవ్రంగా ఉందని ఇది కంటికి కనిపించని శ్రమదోపిడని తెలిపారు. బీజేపీ మతోన్మాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా వ్యవసాయ కార్మికులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు మహబూబాద్ పట్టణంలో ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న పేదలపై మహిళలపై పోలీసులు లాఠీచార్జి దాడి చేసి గుడిసెలు కూలగొట్టడం మంచినీళ్ల బావులను పూడ్చివేయటం లాంటి చర్యలకు కారణమైన వారిపై రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. రియల్ ఎస్టేట్ మాఫియాతో కుమ్మక్కైన ప్రభుత్వ అధికారులతో ప్రజాప్రతినిధులపై చర్య తీసుకొని అందుకు బాధ్యులైన వారిని శిక్షించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారిచే విధానాలు మానుకోవాలని చేసిన వెంటనే వారం వారం డబ్బులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నారీ ఐలయ్య , రాష్ట్ర కమిటీ సభ్యులు పిల్లుట్ల సైదులు జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాల సైదులు కందుకూరి రమేష్ బాబు. బొంగర్ల వెంకన్న నాయకులు గడగోజి వెంకటాచారి ఓగోటి పూలమ్మ గోపదాసు సుధాకర్ పూజల సర్వయ్య ఇంద్రవెల్లి మారయ్య వీరభంగ చిన్న మట్టయ్య మేతరి నాగరాజు బంగారు శ్రీహరి నాయక తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో దళారుల రాజ్యం నడుస్తోంది. ముఖ్యంగా రెవెన్యూ కార్యాలయాల్లో... సామాన్యులు రోజులు, నెలల తరబడి తిరిగినా కాని పనులు, వీరిని ఆశ్రయిస్తే మాత్రం గంటలు, రోజుల వ్యవధిలోనే పూర్తవుతున్నాయి. అధికారులకు, దళారులకు మధ్య సంబంధాలు ఉండడంతో వారు దగ్గరుండి మరీ పనులు చేయించుకుంటున్నారని విమర్శలున్నాయి. సామాన్య ప్రజలు అధికారుల చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా రేపు, మాపు అని తిప్పుతుండడంతో విసిగి వేసారి దళారులను ఆశ్రయిస్తున్నారు. వారికి అడిగినంత సమర్పించుకుని పనులు చేయించుకుంటున్నారు. కొందరు దళారులు అధికారులకు తెలియకుండానే నకిలీ స్టాంపులు, ఫోర్జరీ సంతకాలతో ప్రభుత్వ భూములను ప్రైవేట్ పరం చేస్తున్నారని కూడా ఆరోపణలున్నాయి. రెవెన్యూ అధికారుల వద్ద కంటే దళారుల వద్దే అధిక సంఖ్యలో దరఖాస్తులు ఉంటున్నాయనేది బహిరంగ రహస్యం.



పైసలిస్తనే సర్టిఫికెట్..!

- పనికో రేటు.. .
- కులానికి రూ.500, ఆదాయానికి రూ. 200
- దళారుల వద్దే ఎక్కువ దరఖాస్తులు.
- పట్టాపాస్‌బుక్‌ల కోసం పాట్లు

నవతెలంగాణ-నల్లగొండ

ఆదాయం, నివాసం, కుల, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతోపాటు రైతులకు పట్టాదారుపాస్ బుక్‌లు, పహనీలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల మంజూరు.. ఇలా పని ఏదైనా తహసీల్దార్ కార్యాలయానికి రావల్సిందే. పట్టణ ప్రజలతోపాటు మండల పరిధిలోని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నిత్యం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉంటారు. కొందరు దళారులు ఏండ్లతరబడిగా ఇదే పనిలో పాతుకుపోయి ఉండడంతో.. ఏ అధికారి వచ్చినా వారిని మచ్చిక చేసుకుని పనులు చేసుకుంటారని ఆరోపణలున్నాయి. దీంతో ప్రజలు కూడా దళారులను ఆశ్రయిస్తేనే పనులు త్వరగా పూర్తవుతాయని వారినే సంప్రదిస్తున్నారు. దీంతో దళారులు ప్రతి పనికి ఓ రేటు చొప్పున దరఖాస్తు దారుల నుంచి వసూలు చేసి అధికారులకు వాటాలు అందిస్తారని సమాచారం.

కులానికి 500, ఆదాయానికి 200..

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల 15 బీసీ కులాలకు లక్ష రూపాయలు ఉచిత పథకం ప్రవేశపెట్టడంతో ఆయా కులాలు కులం ఆదాయం సర్టిఫికెట్ల కోసం గత పది రోజుల నుండి లబ్ధిదారులు సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయానికి బారులు తీశారు. దీంతో తహసీల్దార్ కార్యాలయం ప్రజలతో కిక్కిరిసిపోయింది. దీంతో సిబ్బంది లబ్దిదారుల తాకిడికి తట్టుకోలేక కంప్యూటర్ కార్యాలయానికి తాళం వేసుకొని పనిచేస్తున్నారు. కిందిస్థాయి సిబ్బంది అత్యవసర సర్టిఫికెట్ల కోసం కులం సర్టిఫికెట్ కు రూ.500, ఆదాయ సర్టిఫికెట్ కు రూ.200 తీసుకొనిలబ్దిదారులకు ధ్రువ పత్రాలను అందజేస్తున్నారు.

దళారుల వద్దే ఎక్కువ దరఖాస్తులు..

దళారులను సంప్రదిస్తే త్వరగా పనులు పూర్తవుతుండడంతో చాలామంది ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగలేక వారినే ఆశ్రయిస్తున్నారు. రెవెన్యూ అధికారుల వద్ద కంటే దళారుల వద్దే ఎక్కువ దరఖాస్తులు ఉండడం ఈ పరిస్థితికి అద్దం పడుతోంది. పెద్దమొత్తంలో వేతనాలు అందుకునే అధికారుల కంటే దళారులే కోటీశ్వరులుగా మారుతున్నారని, అధికారుల సంపాదన కంటే దళారుల సంపాదనే ఎక్కువగా ఉంటోందని రెవెన్యూ సిబ్బందే చర్చించుకుంటున్నారు.

పట్టాపాస్‌బుక్‌ల కోసం పాట్లు..

రైతులకు ఏడాదిలో ఎకరానికి రూ.8వేల పెట్టుబడి సాయం అందించేందుకుగాను రైతుబంధు పథకం ప్రవేశపెట్టింది. ఇందుకుగాను భూరికార్డుల ప్రక్షాళన చేపట్టి కొత్త పట్టాదారు పుస్తకాలను అందించింది. అయితే ఈ ప్రక్రియలో ఇప్పటికీ చాలామంది రైతులకు కొత్త పాస్‌పుస్తకాలు రాలేదు. పహనీలో పేరు రాయాలన్నా, రిజిస్ట్రేషన్ అయిన భూమికి మ్యుటేషన్ చేయాలన్నా, కొత్త పాస్‌బుక్ ఇవ్వాలన్నా వీఆర్వోల చేయి తడపాల్సిందే. తాము డబ్బులు పెట్టి కొన్న భూమికి రుసుము చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకున్నా వీఆర్వోకు లంచం ముట్టనిదే పేరు మార్చడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. కొత్త పట్టాదారు పాస్‌బుక్‌లకోసం నెలల తరబడి తిప్పించుకుంటున్నారని వాపోతున్నారు. భూమి కొలవాలన్నా సర్వేయర్లు రూ.3 వేల వరకు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు.

మీసేవలోనే దరఖాస్తు చేసుకోవాలి
నా దష్టికి వస్తే చర్యలు తీసుకుంటా
నల్గొండ ఇన్‌చార్జి ఎమ్మార్వో బంద కవిత

ప్రజలు కుల, ఆదాయ, ఇతర సర్టిఫికెట్ల కోసం తహసీల్దార్ కార్యాలయానికి రావాల్సిన అవసరం లేదు. మీ సేవ కేంద్రాల్లోనే దరఖాస్తు చేసుకోవాలి. గడువులోపు మీసేవ ద్వారానే ధ్రువపత్రాలు అందుతాయి. దరఖాస్తుదారులు దళారులను ఆశ్రయించవద్దు. కులం, ఆదాయం ఇతర సర్టిఫికెట్ల జారీ విషయంలో బాధితుల వద్ద సిబ్బంది పైసలు వసూలు చేసినట్లు నా దష్టికి వస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.



అందరూ ఉన్నా... అనాథశవంగా

- చివరి చూపు చూడని భర్త, పిల్లలు
- వ్యాపార సముదాయం ముందు మృతదేహంతో నిరసన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మూడుముళ్ల బంధంలో జీవితాంతం తోడుంటానని నాతిచరామి అంటూ పెళ్లినాటి ప్రమాణాలు చేసిన ఓ భర్త ...కాలక్రమంలో విభేదాలు పొడచూపాయంటూ పదేళ్లుగా భార్యను దూరంగా ఉంచడమే కాక అనారోగ్యంతో క్షీణించి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయిన భార్య శవాన్ని తీసుకు వెళ్లేందుకు, తమపిల్లలను దరిచేరనీయకపోవడంతో భర్త పిల్లలు లేని అనాథ శవంగా విడిచిపెట్టిన హృదయవిదారక ఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణంలో వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకెళ్తే మిర్యాలగూడ పట్టణంలో ప్రముఖ వ్యాపార సముదాయ యజమాని అయిన పైళ్ళ గోపాల్‌రెడ్డి భార్య శ్రీలత మంగళవారం ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృత్యువాత పడింది. ఈ సమాచారాన్ని శ్రీలత తల్లి, బంధువులు భర్త ఆయన గోపాల్‌రెడ్డికి సమాచారం ఇచ్చినప్పటికీ ఏమాత్రం స్పందించకపోగా తన ఇరువురు కుమారులను తీసుకొని రహస్య ప్రాంతానికి వెళ్ళిపోయాడు. దీంతో ఆగ్రహించిన బంధువులు, ప్రజాసంఘాలు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా బంధువుల కథనం మేరకు వెల్డర్‌గా జీవితం సాగించే గోపాల్‌రెడ్డి అభివృద్ధి చెందేందుకు భార్య శ్రీలత తన ఐదెకరాల భూమిని అమ్మి వ్యాపారం చేసేందుకు భర్తకు నగదు అందించిందని, ఆ డబ్బుతోటే వ్యాపారంలో పురోగతి సాధించి అత్యంత విలువైన ఓ వాణిజ్య సముదాయాన్ని నిర్మించాడని తెలిపారు. అనంతర కాలంలో మరో మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని భార్యను చిత్రహింసలకు గురి చేయడంతో పాటు ఇంటి నుండి గెంటి వేశాడని, దీనితో మానసికంగా కృంగిపోయిన శ్రీలత ఆరోగ్యం క్షీణించి అనారోగ్యం పాలయిందని, భర్త గోపాల్‌రెడ్డి మాత్రం తన అక్రమ సంబంధాన్ని కలిగిన మహిళతోటే సహజీవనం చేస్తున్నడని, తన కన్న బిడ్డలను కూడా తల్లిని కలవనీయకుండా దూరం చేశాడని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. కన్నతల్లి చనిపోతే బాధ్యతగా ఆమె మృత దేహాన్ని చూసేందుకు కూడా పిల్లలు సైతం ముందుకు రాకపోవడం శోచనీయం.

ఎమ్మెల్యే గొంగిడి సునీత పరామర్శ

నవతెలంగాణ -ఆలేరుటౌన్

మున్సిపాలిటీ 4వవార్డ్‌కు చెందిన గొట్టిపాముల కాశీనాథ్ అనారోగ్యంతో మృతిచెందగా కుటుంబాన్ని బుధవారం ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఆమె వెంట మున్సిపల్ చైర్మెన్ వస్పురి శంకరయ్య, నాయకులు బేతి రాములు,పత్తి వెంకటేష్, దయ్యాల సంపత్, ఎండిజఫయాజ్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఇంటిపై ఐటీ దాడులు

- హైదరాబాద్ , భువనగిరిలో సోదాలు
- పలు పత్రాలు స్వాధీనం
- ఎమ్మెల్యే మామ మోహన్ రెడ్డి ప్రశ్నించిన అధికారులు భువనగిరి లో కలకలం సృష్టించిన ఐటీ దాడులు

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి కుటుంబం పై బుధవారం తెల్లవారుజామున 5 గంటల 30 నిమిషాలకు హైదరాబాదు లోని కొత్తపేట గ్రీన్ హిల్స్ కాలనీలో ఉన్న సాయి ఎన్‌క్లేవ్ భవనంపై ఐటీ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్‌తో పాటు భువనగిరిలో నివాసముంటున్న ఎమ్మెల్యే మామ మాజీ తహసీల్దార్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఇంటిపై కూడా సోదాలు నిర్వహించి పలు పత్రాలను స్వాధీనపరుచుకున్నారు. మోహన్ రెడ్డిని అదుపులో తీసుకొని పలు ప్రశ్నలు అడిగినట్టు సమాచారం. తెలంగాణలోని హైదరాబాద్, కర్ణాటకలో బెంగళూరులో ఉన్న రియల్ ఎస్టేట్, బిల్డింగ్ డెవలప్‌మెంట్, మైనింగ్, సివిల్ కాంట్రాక్ట్ ఇతర పనులు చేసే పలు కంపెనీలపై ఏకధాటిగా ఐటీ అధికారులు దాడులు చేశారు. సుమారు 12 చోట్ల ఈ దాడులు చేసినట్టు సమాచారం. ఉన్న హిల్ ల్యాండ్ టెక్నాలజీ, మెయిన్ ల్యాండ్ డిజిటల్ టెక్నాలజీ కంపెనీతో పాటు సౌత్ ఆఫ్రికా మైనింగ్ చేస్తున్న తీర్థ గ్రూపులో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, అతని భార్య కోమటిరెడ్డి వనిత రెడ్డి, డైరెక్టర్లుగా కొనసాగుతున్నారు. పైళ్ల శేఖర్ రెడ్డి కంపెనీలలో డైరెక్టర్ గా కొనసాగుతున్న వారి ఇండ్లపై ఆడిటర్ల ఇండ్లపై కూడా దాడులు చేశారు సుమారు 8 నెలలుగా ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి ఇంటిపై దాడి చేశారన్న వార్త వినిపిస్తూనే ఉంది ఆ వార్త నేడు నిజమైంది. పలు పత్రాలను స్వాదినపరుచుకున్న పూర్తి వివరాలు అధికారులు తెలియజేయలేదు.

జిల్లాలో కలకలం సృష్టించిన సోదాలు.

ఐటి దాడులు అనే వార్త యాదాద్రి జిల్లాలో ముఖ్యంగా భువనగిరి నియోజకవర్గంలో కలకలం సృష్టించాయి. బుధవారం ఉదయం నుండి రాత్రి వరకు దీనిపైనే రాజకీయ నాయకులు మేధావులు చర్చించుకున్నారు. భువనగిరిలో ఐటీ దాడులు చేస్తున్న వార్త మీడియా ద్వారా రావడంతో ఎమ్మెల్యే మామ మాజీ తాహసిల్దార్ కోమటిరెడ్డి మోహన్ రెడ్డి ఇంటి వద్ద క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే అభిమానులు మీడియా చేరుకున్నారు. నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో ఐటీ దాడులకు నిరసనగా టిఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపాయి ఈ దాడుల వెనుక బిజెపి రాజకీయ కుట్ర దాగి ఉందని ఆరోపించారు.



రైతాంగానికి అండగా కాంగ్రెస్

- రైతులకు సంకెళ్లు వేసిన సర్కారును కూలదోద్దాం!
- పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో సీఎల్పీ నేత భట్టి

నవతెలంగాణ-నల్లగొండ

రైతాంగానికి కాంగ్రెస్ అండగా నిలబడుతుందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం, రైతు ప్రభుత్వం మరో ఐదు నెలల్లో రానుందని సీఎల్పీ నేత బట్టి విక్రమార్క అన్నారు. భట్టి పీపుల్స్ మార్చి పాదయాత్ర బుధవారం నాగార్జునసాగర్ నియోజకవర్గ పరిధి నుండి నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కనగల్ మండల కేంద్రానికి చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో భట్టి మాట్లాడుతూ ఖమ్మంలో మిర్చి రైతులకు, నేడు భువనగిరిలో రీజనల్ రింగ్ రోడ్డు బాధిత రైతులకు సంకెళ్లు వేసి అవమానించిన దుర్మార్గ కేసీఆర్ ప్రభుత్వాన్ని కూలదోసి ఇందిరమ్మ రాజ్యాన్ని తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. పేదల, రైతుల భూములను బలవంతంగా లాక్కుంటూ, న్యాయం అడిగిన రైతులపై పిడి చట్టాలతో అక్రమ కేసులు పెట్టి సంకెళ్లు వేసిన ఘటనకు జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిలు బాధ్యత వహించాలన్నారు. తెలంగాణకు దశాబ్ద కాలంగా పట్టిపీడిస్తున్న కేసీఆర్ ప్రభుత్వ దయ్యాన్ని పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో తరిమికొట్టనున్నామని తెలిపారు. ఐదు నెలల పాటు ప్రజలు, రైతులు, పేదలు తమ భూములను కాపాడుకోవాలని వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వం వారి భూములకు రక్షణ కల్పిస్తుందన్నారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో మాట్లాడే స్వేచ్ఛ లేకుండా పోయిందని, పోడు భూములకు పట్టాలు లేవని, నిరుద్యోగులకు ఉద్యోగాలు లేవని, పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు లేవని, భూ పంపిణీ లేదని, రైతు రుణమాఫీ, పంట నష్టపరిహారం లేదన్నారు. తమ సమస్యలపై ప్రజలు ప్రశ్నిస్తే పోలీసులతో అణిచివేస్తున్నారు. రావి నారాయణరెడ్డి, చకిలం, ఉప్పునూతల, పాల్వయి, ధర్మ బిక్షం, మల్లు స్వరాజ్యం వంటి గొప్ప నేతలు వచ్చిన నల్గొండ జిల్లా నుండి అవినీతిపరులైన జగదీశ్‌రెడ్డి, గుత్తాలు నాయకులుగా రావడం దురదృష్టకరమన్నారు. వీరిని చూసి ఆనాటి నాయకుల ఆత్మలు ఘోషిస్తున్నాయన్నారు. జిల్లా పెండింగ్ ప్రాజెక్టుల నిర్లక్ష్యంపై జిల్లా మంత్రి జగదీశ్‌రెడ్డి, గుత్తాలు ప్రజలకు జవాబు చెప్పాలన్నారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటిని ముందుకు తీసుకెళ్తామని, జూరాల, కల్వకుర్తి, నెట్టెంపాడు ,భీమా, శ్రీరాంసాగర్, కోయిల్ సాగర్, శ్రీశైలం ప్రాజెక్ట్, నాగార్జున సాగర్ ప్రాజెక్టులను కాంగ్రెస్ కట్టిందని, మళ్లీ అధికారంలోకి రాగానే ఎస్ ఎల్ బిసి సొరంగంలను, నక్కలగండి, ఉదయం సముద్రం, డిండి ఎత్తిపోతలను రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వమే పూర్తి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్ , పిసిసి నాయకులు దుబ్బాక నరసింహ రెడ్డి,మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్, వైస్ ఎంపీపి జిల్లేల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
గురువారం 15 జూన్ 2023

సంక్షేమ రంగాల్లో తెలంగాణ ముందు

- గత పాలకుల హయాంలో అభివృద్ధి జరగలేదు
- వైద్యారోగ్య దినోత్సవంలో మంత్రి జగదీశ్‌రెడ్డి
- ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కంచర్ల



నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు పోతుందని విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నల్లగొండ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్‌లో జరిగిన తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవ కార్యక్రమానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. మిగతా రాష్ట్రాల్లో 20, 30 ఏండ్లు పాలించిన వారి హయాంలోనూ ఇలాంటి అభివృద్ధి జరగలేదని పేర్కొన్నారు. గుజరాత్‌లో అక్కడి ప్రజలకు కిడ్నీ జబ్బు వస్తె ప్రభుత్వం పట్టించుకునే దిక్కు లేదని విమర్శించారు. గుజరాత్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో సరైన వైద్య సౌకర్యాలు లేవన్నారు. దేశంలో పట్టణాలు, పల్లెల్లో 30 నుంచి 40 శాతం తెలంగాణకే అవార్డుల పంట దక్కిందన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వైద్యరంగంలో గణనీయంగా అభివృద్ధి జరిగిందని తెలిపారు. రెండు మెడికల్ కాలేజీలు, మెడికల్ సీట్లు సహ ఆస్పత్రులలో మౌళిక సదుపాయాలు ఉన్నాయన్నారు. ఆనాడు కేవలం 36 డాక్టర్లు ఉంటే.. ఈ రోజు 239 మంది ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు పునరుద్ధరణతోఏటా 10వేల కోట్ల ప్రజాధనం మిగులుతుందని, మెడికల్ కాలజీల ద్వారా మెరుగైన వైద్యం, రీసెర్చ్, కొత్త డాక్టర్లను చేయడం జరుగుతుందన్నారు. తెలంగాణలో 2014లో 2500 మెడికల్ సీట్లు ఉంటే నేడు ఆ సంఖ్య 25వేలకు పెరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, డీఎంహెచ్‌వో కొండలరావు, మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ లచ్చు నాయక్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజకుమారి, వార్డు కౌన్సిలర్లు, ఆస్పత్రి సిబ్బంది, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాసుపత్రిలో పండ్లు పంపిణీ..

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ప్రభుత్వాసుపత్రిలో వైద్యం ఎలా ఉంది అని రోగులను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేట్ దీటుగా కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వాసుపత్రిలో డాక్టర్లు మంచి వైద్యం అందిస్తున్నారని, ప్రైవేట్ ఆస్పత్రుల కెళ్లి డబ్బులు వృధా చేయకుండా ప్రభుత్వాసుపత్రిలో మెరుగైన వైద్యం చేయించుకోవాలని రోగులకు ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ లచ్చునాయక్, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ రాజకుమారి, సిబ్బంది , వివిధ వార్డుల కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో తెలంగాణ ముందంజ

శాసనమండలి చైర్మెన్ గుత్తా, ఎమ్మెల్యే రవీందక్రుమార్

దేవరకొండ : అభివృద్ధి సంక్షేమ రంగాలలో తెలంగాణ ముందంజలో ఉందని శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం స్థానిక సాయి రమ్య ఫంక్షన్ హాల్‌లో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల ఆరోగ్యం కాపాడుకోవడం కోసం దేవరకొండ ప్రభుత్వ ఆస్పత్రిలో సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో 8 ప్రాథమిక హెల్త్ సెంటర్లు, పల్లె దవఖానలు, బస్తీ దవఖానలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో రాష్ట్రంలో ఐదు మెడికల్ కాలేజీలు ఉండేవని ప్రస్తుతం 27 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనంతరం గర్భిణీ మహిళలకు కేసీఆర్ న్యూట్రిషన్ కిట్టులను పంపిణీ చేశారు. ఉత్తమ సేవలందించిన డాక్టర్లకు, ఏఎన్ఎంలకు, ఆశా వర్కర్లకు, అవార్డులు అందజేశారు. ఆర్డిఓ గోపిరామ్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీలు నల్లగాసు జాన్‌యాదవ్, మాధవరం సునీత జనార్ధన్‌రావు, దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, జెడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మెన్ ఎండీ. రహత్ అలీ, డీసీహెచ్ఓ మాత్యనాయక్, డిప్యూటీ డీసీహెచ్ఓ కృష్ణకుమారి, ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ రాములు నాయక్, మాజీ మున్సిపల్ చైర్మన్ వర్య దేవేందర్ నాయక్, టీవీఎన్ రెడ్డి, వల్లపురెడ్డి ,కౌన్సిలర్లు ,ఎంపీటీసీలు, సర్పంచులు, వైద్యులు, ఆశ వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవాన్ని నిర్వహించారు. చిట్యాల పట్టణంలోని లక్ష్మి గార్డెన్లో వైద్య ఆరోగ్య దినోత్సవానికి ముఖ్యఅతిథిగా నకిరేకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న ఉత్తమ వైద్యులు, ఉత్తమ ఎఎన్ఎంలు, ఉత్తమ ఆశా వర్కర్లకి ప్రశంసా పత్రాలను జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్ జడల ఆది మల్లయ్య యాదవ్, జెడ్పీటీసీ సుంకరి దనమ్మ యాదగిరి గౌడ్, రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన జ్యోతి బలరాం యాదవ్, నార్కట్ పల్లి ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఎంపిడిఓ లాజర్, మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి, కేతేపల్లి జెడ్పీటీసీ స్వర్ణలత, మున్సిపాలిటీ కమిషనర్ మందడి రామదుర్గా రెడ్డి, డిప్యూటీ ఎమ్మార్వో రాగ్యా నాయక్, నకిరేకల్ ఏరియా హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ శిరీష, రామన్నపేట ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్‌తోనే ఆరోగ్య తెలంగాణ

సీఎంఆర్ఎఫ్ చెక్కులు, కేసీఆర్ కిట్ల పంపిణీ



దశాబ్ది ఉత్సవాల్లో ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడ : కేసీఆర్‌తోనే ఆరోగ్య తెలంగాణ సాధ్యమవుతుందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం స్థానిక ఏఆర్బీ ఫంక్షన్ హాల్‌లో వైద్యారోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగానికి తెలంగాణ ప్రభుత్వం ప్రధాన ప్రాముఖ్యత ఇస్తుందని చెప్పారు. గర్భిణీ స్త్రీ నుండి డెలివరీ అయ్యేంతవరకు అన్ని రకాల వైద్య సేవలు ఉచితంగా అందిస్తూ డెలివరీ అయ్యాక నగదు ప్రోత్సాహం అందించి కేసీఆర్ కిట్టు అందిస్తున్న ఘనత తెలంగాణ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు గాను గ్రామీణ ప్రాంతాలలో పల్లె దావకానాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మిర్యాలగూడ పట్టణంలో ఉన్న ఏరియా ఆసుపత్రిని 200 పడకలుగా పెంచి అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. అనంతరం 58 మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య రంగాలలో విశేష సేవలు అందించిన వారిని ఘనంగా సత్కరించారు. బాలింతలకు కేసీఆర్ కిట్టు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చెన్నయ్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ కేసా రవి, ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ శ్రీనివాస సమరత్, ఎంపీపీలు నూకల సరళ హనుమంతరెడ్డి, బాలాజీనాయక్, జెడ్పీటీసీ మంగమ్మ, మున్సిపల్ వైస్ చైర్మెన్ కుర్ర విష్ణు, మున్సిపల్ కమిషనర్ రవీంద్ర సాగర్, వైద్యాధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, కౌన్సిలర్‌లు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు.

బంగారు తెలంగాణ నిర్మించడమే కేసీఆర్ లక్ష్యం



ఎమ్మెల్యే నోముల భగత్

నాగార్జునసాగర్ : తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తరువాత బంగారు తెలంగాణగా నిర్మించడమే ముఖ్యమంత్రి కేసీఆర్ ముందున్న ఏకైక లక్ష్యమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా కమలా నెహ్రూ ఏరియా ఆస్పత్రిలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నందికొండ మున్సిపాలిటీ చైర్పర్సన్ గౌరవ సలహాదారుడు కర్ణ శరత్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మందా రఘువీర్ బిన్నీ,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మొదుకూరి రాంబాబు, మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, దవాఖాన సిఎంఓ. బాను ప్రసాద్ నాయక్, డాక్టర్ చక్రవర్తి, బీఆర్ఎస్ నాయకులు చంద్రయ్య, చంద్రమౌళి, బండి చేన్నకేశవులు, మహేష్, హర్ష మల్లేష్, నక్క కిషోర్, బాబా, వర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

రైతులతో సంతకాలు చేయించుకున్న తర్వాతనే గుత్తేదారులకు బిల్లులు చెల్లించాలి

- స్థాయి సంఘాల సమావేశంలో జెడ్పీ చైర్మెన్ బండ నరేందర్‌రెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ

విద్యుత్తు నియంత్రికలు, కరెంటు స్తంభాల ఏర్పాటు చేసినట్లు రైతులతో సంతకాలు చేయించుకున్న తర్వాతనే గుత్తేదారులకు బిల్లులు చెల్లించాలని జిల్లాపరిషత్తు ఛైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. బుధవారం నిర్వహించిన జడ్పీ స్థాయి సంఘాల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొంత మంది కాంట్రాక్టర్లు రైతులతోనే గుంతలు, దిమ్మలు నిర్మిస్తూ బిల్లులు మాత్రం వారే తీసుకుంటున్నట్లు తెలిసిందన్నారు. బెల్టుదుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. నార్కట్‌పల్లిలో పాఠశాల పక్కనే బెల్టు దుకాణం ఏర్పాటు చేయడంతో మద్యం సేవించిన వారు పాఠశాల తాళాలు ధ్వంసం చేస్తున్నారన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వైస్ ఛైర్మెన్ పెద్దులు మాట్లాడుతూ జీలుగు, జనుము విత్తనాలతోపాటు రాయితీతో కూడిన ఎరువులు రైతులకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో ప్రేమ కరణ్‌రెడ్డి, డిప్యూటీ సీఈవో కాంతమ్మ స్థాయి సంఘాల చైర్పర్సన్, మునుగోడు జెడ్పీటీసీ నారబోయిన స్వరూపరాణి, చింతపల్లి జెడ్పీటీ కంకణాల ప్రవీణారెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హాంజ బావోజి మృతి తీరని లోటు :ఎమ్మెల్యే



నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

హాంజ బావోజీ మృతి బాలాజీ నగర్ గ్రామ ప్రజలకు తీరని లోటని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం మండలంలోని బాలాజీ నగర్ తండాకు చెందిన హంజ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రాంపురం గ్రామానికి చెందిన తేర రాధమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, పీఏసీఎస్ చైర్మెన్ యెలుగురి వల్లపురెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తోటకురి పరమేష్‌యాదవ్, సర్పంచ్ పార్వతి వెంకన్న, ఎంపీటీసీ మెగావత్ బన్సీలాల్‌నాయక్, నాయకులు అర్వపల్లి నర్సింహ్మా, పాల్వాయి రంగారెడ్డి, మాజీ ఎంపీటీసీ సంగునాయక్, కొండల్ బొడ్డుపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

సకల సౌకర్యాలతో శివాలయం నిర్మాణం



- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-కేతెపల్లి

సకల సౌకర్యాలతో ఇనుపాముల శివాలయంను పునః నిర్మిస్తాం అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతపల్లి మండలం ఇనుపాముల గ్రామంలో మల్లన్నగుట్ట మీద నూతనంగా నిర్మించనున్న శ్రీ పచ్చల పార్వతి సోమేశ్వర స్వామి దేవాలయానికి వెళ్లటానికి రూ.1.50 కోట్ల రూపాయలతో 65వ నెంబర్ జాతీయ రహదారి నుండి గుట్ట మీద వరకు వేసే సీసీ రోడ్డు పనులకు బుధవారం ఎమ్మెల్యే శంకుస్థాన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక అనేక దేవాలయాలను ముఖ్యమంత్రి కేసీఆర్ సాధ్యంలో అత్యంత వైభవపేతంగా పునర్ నిర్మించామని చెప్పారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టేలా దేవాలయాలను నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మారం వెంకట్‌రెడ్డి, నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ కొప్పుల ప్రదీప్‌రెడ్డి, జెడ్పీటీసీ బొప్పని స్వర్ణలత, సర్పంచ్ జాల వెంకటరెడ్డి, శివాలయం కమిటీ చైర్మెన్ కానుగు యాదగిరి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నత్త నడకన మన ఊరు మనబడి ప్రణాళిక పనులు

- ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్



నవతెలంగాణ-మిర్యాలగూడ

నత్త నడకన మన ఊరి మనబడి ప్రణాళిక పనులు జరుగుతున్నాయని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్ ఆరోపించారు. ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో మిర్యాలగూడ పట్టణంలో ఉన్న గాంధీ పార్క్ పాఠశాలను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా గాంధీ పార్క్ స్కూల్ నూతన భవనాన్ని ఒక కోటి 88 లక్షల 30 వేల వ్యయంతో పనులు ప్రారంభించి ఇప్పటికీ సంవత్సరం కాలం అవుతున్న కూడా ప్రారంభం కాలేదని, నూతన విద్యా సంవత్సరం విద్యార్థులకు సమస్యలతో పాఠశాల స్వాగతం పలికే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆర్డీవో ఆఫీస్ ఆమడ దూరంలో ఉన్న పాఠశాల పరిస్థితి ఈ విధంగా ఉంటే డివిజన్ పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాల పరిస్థితి ఏ స్థితిలో ఉందో తెలుసుకోవాల్సిన అవసరం లేదన్నారు. కనీస మౌలిక సదుపాయాలు బాత్రూం బ్లాక్ బోర్డ్స్ లేకుండా ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలను ప్రారంభిస్తుందన్నారు. పేద విద్యార్థులు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి సకాలంలో పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలన్నారు. లేని పక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు జగన్, వదుద్ రేహన్, బిందు, జావేద్, సాయిరాం, శంకర్ తదతరులు పాల్గొన్నారు.

ఎల్ఓసీ అందజేత



నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని వాసవి నగర్‌కు చెందిన కోట కోటయ్యకు రూ.1.50 లక్షల ఎల్ఓసీ మంజూరైంది. బుధవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లబ్దిదారునికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఎల్ఓసీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

చేగువేరా యువతరానికి స్ఫూర్తి



నవతెలంగాణ-తిరుమలగిరిసాగర్

ప్రపంచ విప్లవకారుడు చేగువేరా యువతరానికి స్ఫూర్తి అని ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ అన్నారు. బుధవారం చేగువేరా 95వ జయంతి కార్యక్రమాన్ని మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కోరే రమేష్ మాట్లాడుతూ.. వైద్య వృత్తిలో, ఇంజినీరింగ్ విద్యలో పట్టా పుచ్చుకొని, బహు బాషలలో అనర్గలంగా మాట్లాడే ప్రావీణ్యం, రచయితగా, కవిగా రాణించిన వ్యక్తి చేగువేరా అన్నారు. అన్యాయానికి వ్యతిరేకంగా నిలిచినప్పుడే చేగువేరా ఆశయాలు సాధించగలం అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నల్లబెల్లి జగదీష్, పండు, చందు, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో ప్రగతి కళాశాల విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-నల్లగొండ





బుధవారం ప్రకటించిన నీట్ 2023 ఫలితాలలో నల్లగొండ పట్టణంలోని ప్రగతి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. కళాశాలకు చెందిన వీ. అక్షిత - 570, ఆర్. దినేష్ - 547, యల్. మహేష్ -434, డి. రేవతి - 430, నస్రీన్-430, బి. శ్రీలేఖ - 426, వి. సందీప్ కుమార్ రాజు - 426, యస్. సంతోషిని - 421, ఎస్. కీర్తన - 417, పి. కీర్తన - 394, బి. దివ్య - 386 మార్కులను సాధించి నల్లగొండ జిల్లాలో ప్రగతి జూనియర్ కళాశాల ది బెస్ట్ కళాశాల అని నిరూపించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను వారి తల్లిదండ్రులను అందుకు సహకరించిన అధ్యాపక బృందానికి చైర్మన్ చందాకృష్ణమూర్తి, డైరెక్టర్లు ఎ. నరేందర్ బాబు, ఎస్. శశిధర్ రావు, చందా శ్రీనివాస్, పైళ్ళ రమేష్ రెడ్డి అభినందనలు తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణతో కూడిన ప్రణాళికబద్ధమైన విద్యాబోధన, అంకితభావం కలిగిన యాజమాన్యం, అధ్యాపకబృందం కృషివలన ఉత్తమ ఫలితాలు సాధించడం జరిగిందని చైర్మెన్ తెలిపారు.

పలు కుటుంబాలను పరామర్శించిన వీరేశం



నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందంపల్లి గ్రామంలో పలువురు కుటుంబ సభ్యులను బుధవారం మాజీ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతూ ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న తండు వెంకన్న, బత్క నాగరాజు,పాలడుగు మహేష్, వరికుప్పల వెంకన్న ను పరామర్శించి ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకొని ఆర్థిక సహాయం అందజేశారు. రోడ్డు ప్రమాదంలో గాయపడ్డి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మాదగోని నాగరాజు, కొప్పుల మల్లారెడ్డి లను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

అంగన్‌వాడీ ఉద్యోగుల జీపు జాతను జయప్రదం చేయండి

- 24న నల్లగొండకు యాత్ర
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండపల్లి సత్తయ్య



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఐసీడీఎస్‌కు బడ్జెట్‌ను పెంచి, ఐసీడీఎస్‌కు ప్రమాదకరమైన 2020 నూతన జాతీయ విద్య విధాన చట్టాన్ని రద్దు చెయ్యాలని, 45వ ఐఎల్ఎస్ సిపారసులు అమలు చెయ్యాలని, అంగన్వాడీ టీచర్లందరికి కనీస వేతనం 26వేలు చెల్లిస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ ఈ నెల16 న ఆదిలాబాద్‌లో ప్రారంభమయ్యే అంగన్వాడీ ఉద్యోగుల జీపు జాతను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య పిలుపునిచ్చారు. బుధవారం నల్లగొండ ప్రాజెక్ట్ కమిటీ ఆధ్వర్యంలో గొల్లగూడలో పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జీపుయాత్రలో భాగంగా ఈనెల 24న నల్లగొండకు వస్తున్నందున ప్రాజెక్ట్ పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చెయ్యాలని కోరారు. ఈనెల 16న ఆదిలాబాద్‌లో ప్రారంభమైన జీపుయాత్ర 30న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నంలో ముగుస్తుందని తెలిపారు. జులై 10న కోరికల దినం సందర్భంగా నల్ల చీరలతో జిల్లా కలెక్టరేట్ల ముందు జరిగే ధర్నాలో అంగన్వాడీ ఉద్యోగులంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ ప్రాజెక్టు నాయకులు ఆర్. మంజుల, కే.విజయలక్ష్మి, వీ.రజిత, సిహెచ్. భారతి, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు.

బకాయి బిల్లులు, వేతనాలు వెంటనే చెల్లించాలి

- సీఐటీయూ మండల కన్వీనర్ భీమగాని గణేష్



నవతెలంగాణ-నల్లగొండ

మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయి ఉన్న బిల్లులు, గౌరవ వేతనాలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ తిప్పర్తి మండల కన్వీనర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి గణేష్ మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులు అనేక సంవత్సరాల నుంచి కష్టనష్టాలను భరిస్తూ ప్రభుత్వం తమ కష్టాలను ఏనాడైనా గుర్తిస్తుందని పని చేస్తా ఉంటే కార్మికులకు సుమారుగా నాలుగు నెలల బిల్లులు పెండింగ్లో ఉండడం వలన అప్పులు తెచ్చిన దగ్గర ఒత్తిడి పెరుగుతుండడం వలన కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే బకాయి బిల్లులు, వేతనాలు పెంచిన వేతనంతో కలిపి చెల్లించాలన్నారు. పాఠశాలల్లో కావాల్సిన మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా కోశాధికారి కిన్నెర సైదమ్మ, మండల అధ్యక్షులు, పోలగోని యాదమ్మ, రూతమ్మ, రేణుకా సత్తమ్మ, వెంకటమ్మ, ఇందిరమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

నీట్ ఫలితాల్లో కేఎల్ఎన్ కళాశాల విద్యార్థుల ప్రతిభ





నవతెలంగాణ-మిర్యాలగూడ

నీట్ ఫలితాల్లో కేఎల్ఎన్ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి అగ్రగామిగా నిలిచారు. కళాశాలకు చెందిన ఎం.ఐశ్వర్య 1,567 ర్యాంకు, వీ.పూజ శ్రీ 16,040, బీ.మేఘన 22,108, ఆర్.అక్షయ 44,808 ర్యాంకులు సాధించినట్లు బుధవారం కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్ తెలిపారు. ఆల్ ఇండియా ర్యాంకుతో ఎంబీబీఎస్ సీట్లు సాధిస్తున్నారని చెప్పారు. ఇంకా వివిధ కేటగిరీలలో రాష్ట్రంలో ఎంబీబీఎస్ సీట్లు సాధించే వారు 15 మంది ఉన్నారని, ఒకే క్యాంపస్ నుండి సాధారణ విద్యార్థులతో ఇలాంటి అద్భుత ఫలితాలు రావడం అధ్యాపకుల భోధన సామర్థ్యం, నిర్దిష్ట ప్రణాళిక కారణం అని తెలిపారు. ఇంటర్ నుండి 2000 లోపు ఆల్ ఇండియా ర్యాంకులు సాధించి 500 కు పైగా మార్కులు నలుగురు విద్యార్థులు సాధించి నల్గొండ జిల్లాలో అగ్రగామిక నిలిచినట్లు చెప్పారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయనతో పాటు డైరెక్టర్లు నరేందర్‌రెడ్డి, పీఎల్ఎన్ రెడ్డి, హనుమంతరెడ్డిలు అభినందించారు.

ఏకశీల కార్పొరేట్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు
- ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్



నవతెలంగాణ-నల్లగొండ


విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్న ఏకశీల కార్పొరేట్ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం కనగల్ మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇష్టారాజ్యంగా ఇస్లాం నగర్‌లో ఏకశీల పాఠశాల వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఏకశీల పాఠశాలకు స్టేట్ సిలబస్ పర్మిషన్‌తో పేద, మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ సీబీఎస్ పేరుతోవిద్యార్థుల తల్లి దండ్రులను మోసం చేస్తూ నడిపిస్తున్న విద్యాశాఖ అధికారులు మాత్రం చూసీ చూడనట్టువ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పేద మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తూ అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాల పై చర్యలు తీసుకొని చీటింగ్ కేసు పెట్టాలన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలపై పర్యవేక్షణ శూన్యమా లేక కమీషన్ల కోసమే నా అని ఆవేదన వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల జీవితాలతో ఆటలాడుతున్న ఏకశీల పాఠశాలపై చర్యలు తీసుకోకపోతే ప్రత్యక్ష ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో కనగల్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నవీనరెడ్డి, అజయ్, పాష, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గిరిజన చైతన్య పాద యాత్రకు అపూర్వ స్పందన



నవతెలంగాణ-పెద్దవూర

నాగార్జున సాగర్ నియోజకవర్గంలో బుధవారం జానారెడ్డి తనయుడు జయవీర్ చేపట్టిన గిరిజన చైతన్య యాత్రను జెండా ఆవిష్కరించి తల్లి సుమతి బొట్టుపెట్టి పాదయాత్రను ప్రారంభించారు. గేమ్యానాయక్ తాండ, భాసోనిబావి, ఎర్రకుంట తండ, భాసోనోబావి తాండ, కోమటికుంట తాండ, జయరాం తండా వరకు మొదటి రోజు కొనసాగింది. కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున పాద యాత్రలో పాల్గొన్నారు. మొదటి రోజే యాత్రను టీపీసీసీ డిలిగేట్ నంబర్ కర్నాటి లింగారెడ్డి ఆధ్వర్యంలో పాదయాత్రకు అపూర్వ స్పందన లభించింది. ఈ సందర్భంగా జయవీర్ మాట్లాడుతూ నియోజక వర్గంలో జనారెడ్డి హయాంలోనే ఇండ్లు, విద్యుత్, లింకురోడ్లు, గిరిజనులకు పొడుభూముల పంపిణి జరిగాయని తెలిపారు. కాంగ్రెస్ తెలంగాణలో అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.500 లకే గ్యాస్ సిలెండర్, ఏక కాలంలో 2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, పీసీసీ సెక్రటరీ కొండేటి మల్లయ్య, జిల్లా కాంగ్రెస్ డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, నిడమనూరు జడ్పీటీసీ రామేశ్వరి, పార్టీ మండల అధ్యక్షులు పబ్బుగిరి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చంద్రరెడ్డి, నాగార్జున సాగర్ నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు పుచ్చకాయల రమణారెడ్డి, గడ్డంపల్లి వినయ్‌రెడ్డి, చల్ల హన్మంత్‌రెడ్డి ఉన్నారు.

అనుదినం జనపక్షం

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
గురువారం 15 జూన్ 2023



పుస్తకాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి
నవతెలంగాణ-సూర్యాపేట

పాఠశాలల్లో దుకాణాలు తెరిచి అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ డిమాండ్ చేశారు.ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక డీఈఓ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కొన్ని ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలల్లోనే దుకాణాలు తెరిచి వేలాదిరూపాయలకు అక్రమంగా పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్నారని విమర్శించారు.పాఠశాలల్లోనే షూ, బెల్ట్, టై, యూనిఫామ్ కొనాలని హుకుం జారీ చేస్తున్నారని ధ్వజమెత్తారు.గతేడాదితో పోలిస్తే ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకొని విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను వేధిస్తున్నారన్నారని పేర్కొన్నారు.విద్యాశాఖ అధికారులు ప్రయివేట్ విద్యాసంస్థలను సందర్శించి విచారణ చేపట్టి పాఠశాలలయాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్, జిల్లా నాయకులు వినయ్, శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ప్రభుత్వం ప్రత్యేకకార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
నవతెలంగాణ-తిరుమలగిరి



రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసే తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భైరబోయిన వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. ఎన్నికలు రాగానే కేవలం జెండాలు మోసే బోయిలుగా ఓటు బ్యాంకుగా వాడుకున్న ప్రభుత్వం ఎన్నికలు అయి పోగానే ముదిరాజుల సంక్షేమాన్ని విస్మరిస్తుందన్నారు. గతంలో ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు చేసిన సమైక్య పాలనలోనూ తీవ్ర అన్యాయం వాటిల్లి ందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా ప్రభుత్వ కేసీఆర్ ముదిరాజ్‌లను గుర్తించడంలో విఫలమైందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ కులాలకు ఆర్థిక సాయం అందించే పథకంలో ముదిరాజ్ కులాన్ని చేర్చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.వారు బీసీ పరిధిలోకి రారా అని ప్రశ్నించారు.రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పకతప్పదని హెచ్చరించారు.

సహకార సంఘాల అభివృద్ధి ప్రభుత్వం కృషి
నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

సహకారసంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని శాసనసభ్యుడు శానంపూడి సైదిరెడ్డి అన్నారు.బుధవారం మండలపరిధిలోని లక్కవరం, శ్రీనివాసాపురం గ్రామపంచాయతీ పరిధిలలో నాబార్డ్ నిధుల నుండి మంజూరైన 70లక్షల రూపాయలతో లక్కవరంలో నూతనగోదాం ప్రారంభం, శ్రీనివాసాపురం నూతన గోదాం పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.లింగగిరి ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం రైతులకు సేవలందించడంలో అగ్రభాగాన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీను, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంతగాని లక్ష్మమ్మ శ్రీనివాస్‌గౌడ్, లింగగిరి పీఏసీఎస్ చైర్మెన్ కట్ట గోపాల్‌రావు, సర్పంచులు పత్తిపాటి రమ్యానాగరాజు, మన్నెపంగు సౌజన్య, కర్నాటి అంజిరెడ్డి, ఎంపీటీసీ వల్లపునేని విజయలక్ష్మి, రణపంగు కాశమ్మ సీఈఓ మంత్రిప్రగడ జనార్దన్‌రావు, సంఘం డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



'చలో హైదరాబాద్‌కు'తరలివెళ్లిన సీఆర్పీలు
నవతెలంగాణ-తుంగతుర్తి

సమగ్ర శిక్షాఅభియాన్ పరిధిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ సమస్యల పరిష్కారానికి చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి బుధవారం మండలంలోని సీఆర్పీలు తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 ఏండ్లుగా విద్యాశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌లకు వెంటనే సమానపనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో 30శాతం వెయిటేజీ సౌకర్యం కల్పించాలని కోరారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ప్రమాద బీమా అమలు చేయాలని, తక్షణమే సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన సీఆర్పీల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. తరలిన వారిలో సీఆర్పీలు మల్లయ్య, నరేష్,జ్యోతి,సరిత తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పరీక్షా ప్యాడ్లు పంపిణీ
నవతెలంగాణ-తిరుమలగిరి

మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మంచి సుగుణశీలి, సేవాతత్పరుడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు చేసిన మహనీయుడు రీజియన్ చైర్మెన్ రేగూరి వెంకన్న పుట్టిన రోజు సందర్భంగా తిరుమలగిరి జెడ్పీ హెచ్ఎస్ హైస్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఈ ఏడాది స్కూల్ ఓపెనింగ్‌లోనే లయన్స్‌క్లబ్ సేవలందించాలనే కోరికతో విద్యార్థులకు ఎగ్జామ్‌ప్యాడ్స్, పెన్నులు, నోట్ బుక్స్ అందజేశామన్నారు.నేటి పిల్లలే రేపటి బావి భారతపౌరులు కాబట్టి మీరు మంచిగా చదువుకొని మంచిజాబ్స్ పొంది సెట్ అయిన తర్వాత మీరు కూడా సేవ చేయాలనే దృక్పథంతో మీ ముందుకు లయన్స్‌క్లబ్ ద్వారా వచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అయిత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, లయన్ గోడిశాల శ్రీనివాస్, ఏమోజు రవీందర్, లయన్ బన్సరి నర్సయ్య, లయన్ మందడి పద్మారెడ్డి, లయన్ సతీష్, లయన్ కాకి వెంకట్‌రెడ్డి, లయన్ సోమేష్, స్కూల్ హెడ్మాస్టర్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.





తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షునిగా నాగయ్యగౌడ్
- అభినందించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ గౌడసంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా కెక్కిరేణి నాగయ్యగౌడ్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు పల్లెలక్ష్మణ్ గౌడ్ తెలిపారు.బుధవారం రాత్రి స్థానిక క్యాంప్ కార్యాలయంలో మంత్రి జగదీశ్‌రెడ్డి నాగయ్యగౌడ్‌ను అభినందించారు.ఈ సందర్భంగా నాగయ్యగౌడ్ మాట్లాడుతూ మంత్రి సహకారంతో గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.అదేవిధంగా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాగయ్యగౌడ్‌ను పూలమాలలు, శాలవాలు,బొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లు గీత సహకార సంఘం చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్,జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్,భైరు వెంకన్న గౌడ్,జై గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్‌గౌడ్,ఫొటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్‌గౌడ్,కౌన్సిలర్ రాపర్తి శ్రీనివాస్‌గౌడ్,కటికం శ్రీనివాస్ గౌడ్, పల్స వెంకన్నగౌడ్, కక్కిరేణి సత్యనారా యణగౌడ్,ఎల్గురి రాంబాబుగౌడ్, రమాకిరణ్‌గౌడ్, ఆనంతుల నాగరాజు గౌడ్,కెక్కిరేణి ఆనంద్,రాపర్తి సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ ఫలితాలలో రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ ముందంజ
నవతెలంగాణ-కోదాడరూరల్

దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్స్ అభ్యసించడానికి ఉద్దేశించిన ఎంట్రన్స్ టెస్ట్ నీట్ యూజీ ఫలితాలలో రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ మంచి ర్యాంకులు సాధించి ముందంజలో ఉంది. మంగళవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలలో పట్టణంలోని రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన కే హరిణి,(509) పెన్నా అబ్దుల్‌అబ్దుల్ హ మహమ్మద్ ఇబ్రహీం(459), ఎస్‌డి మదిహ తబ్సం(441), జి.కీర్తన,(437), వై.సాయిశ్రీ,(420), కే.కీర్తన (400) మార్కులు పొంది ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించారు.ఈ సందర్భంగా ఆ కళాశాల చైర్మెన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఎంబీబీఎస్ సీట్లు పొందడానికి జరిగే నీట్ ఎంట్రెన్స్ నందు ప్రతి సంవత్సరం అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి దేశంలో వివిధ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్లు పొందుతున్నారని తెలిపారు.ఈ ఏడాది నీట్ ఫలితాలలో 10మంది విద్యార్థులకు అకాడమీ నుండి ఎంబీబీఎస్ సీట్లు పొందారన్నారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ దవాఖానలలో మెరుగైన వైద్యసేవలు
- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ దవాఖానలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలు, వినూత్న కార్యక్రమాలతో ప్రజావైద్యంపై ప్రజల్లో పెరిగిన నమ్మకమని అన్నారు.స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిన వైద్యారోగ్య రంగం గర్భిణీలకిచ్చే న్యూట్రిషన్ కిట్లు ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి తొలిఅడుగులు వేయడం జరిగిందన్నారు.అనంతరం వైద్య ఆరోగ్యశాఖలో ఉత్తమంగా సేవలు అందించిన వారిని ఎమ్మెల్యే మెమొంటో, శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, కోదాడ ఆస్పత్రి సూపరింటెండెంట్ నర్సింహ, వివిధ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల డాక్టర్లు సురేష్, లక్ష్మీప్రసన్న, రంజిత్‌రెడ్డి, యాదగిరి, డాక్టర్ నవ్య, సాంబశివరావు, రజిని, మున్సిపల్ వైస్‌చైర్మెన్ పద్మ మధుసూదన్,యునియన్ జిల్లా ప్రధానకార్యదర్శి యాతాకులమధుబాబు, సర్పంచులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు,సంధ్యారాణి, నెమ్మాదిప్రకాష్‌బాబు దేవమణి, ఎంపీటీసీలు, సొసైటీచైర్మెన్లు, కౌన్సిలర్లు గుండెల సూర్యనారాయణ, జ్యోతి శ్రీనివాసయాదవ్, సంపేట ఉపేందర్, గ్రంథాలయ చైర్మెన్ రహీం, యూనియన్ నాయకులు, వైద్యఆరోగ్యశాఖ ద్వారా లబ్ధిపొందిన లబ్ధిదారులు, బీఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.


కోదాడలో...


తుంగతుర్తిలో...


హుజూర్‌నగర్‌లో...

ప్రభుత్వాస్పత్రులపై ప్రజలకు పెరిగిన నమ్మకం

హుజూర్‌నగర్ : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వైద్య ఆరోగ్య శాఖలో అమలు చేస్తున్న విప్లవత్మకమైన పథకాల వల్ల ప్రభుత్వాస్పత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.స్థానిక స్వర్ణవేదిక ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన వైద్య ఆరోగ్య దినోత్సవంలో ఆయన మాట్లాడారు.గతంలో ప్రభుత్వాస్పత్రికి వెళ్లాలంటేనే ప్రజలు భయపడే వారని, నేడు అందుకు పరిస్థితి భిన్నంగా ఉందన్నారు.నేడు ప్రభుత్వాస్పత్రుల్లో అన్ని రకాల వైద్యం అందుతుందన్నారు. డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేశారని డయాగ్నస్టిక్ కేంద్రాల ఏర్పాటు బ్లడ్ బ్యాంకుల ఏర్పాటు జరిగిందన్నారు.ప్రసవాల సంఖ్య కూడా పెరిగిందన్నారు.కేసీఆర్ కిట్‌తో పాటు అందే 13000 ప్రతి పుట్టిల్లు ఎప్పటికీ మరువలేనిదన్నారు.జిల్లాకొక మెడికల్ కళాశాల ఏర్పాటును ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకొని అమలుచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కోటాచలం,ఏరియాస్పత్రి సూపరింటెండెంట్ కరణ్, జెడ్పీటీసీ గోకుల సైదిరెడ్డి,ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, దొంతగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కడియంవెంకట్‌రెడ్డి,వైద్యశాఖ అధికారులు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యరంగానికి బడ్జెట్‌లో రూ.12,300 కోట్లు ప్రవేశపెట్టిన సీఎం

తుంగతుర్తి : తెలంగాణలో వైద్య రంగానికి బడ్జెట్‌లో రూ.12,300 కోట్లు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆరోగ్య సిబ్బందికి డ్రెస్ చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి లోని 30 పడకల దవాఖానను రూ.45 కోట్ల నిధులతో రానున్న రోజుల్లో వైద్య విధానపరిషత్ ఆధ్వర్యంలో 100 పడకల ఆస్పత్రిగా రూపుదిద్దుకోనున్నట్లు తెలిపారు.తెలంగాణలో నూతనంగా 20 మెడికల్ కళాశాలను ఏర్పాటుచేసిన ఘనత ముఖ్య మంత్రిదేనన్నారు.రానున్న రోజుల్లో హైదరాబాదులో అత్యాధునికంగా ఆధునిక హంగులతో నాలుగుసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టనున్నట్లు తెలిపారు.సమాజంలో ఆశాకార్యకర్తలు చేస్తున్న సేవలు మరువలేనన్నారు. తక్కువ జీతంతో ఎక్కువ కష్టపడే వాళ్ళుగా గుర్తింపు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ రజాక్, డిఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీఐఓ పెండెం వెంకటరమణ, తహసీల్దార్ రాంప్రసాద్, డాక్టర్ నాగు నాయక్, డాక్టర్ మమత, స్పందన, సముద్రాల సూరి, ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగ్రో రైతుసేవాకేంద్రం డీలర్లకు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట జిల్లా ఆగ్రో రైతు సేవాకేంద్రం డీలర్లకుమండలంలోని కేసారంలోని రైతువేదికలో వానకాలం సీజన్ 2023 పై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్ మాట్లాడారు.రాష్ట్రంలో వ్యవసాయ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన సంస్థ, తెలంగాణ ఆగ్రోస్ అన్నారు. ఇవి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పరికరాలు, అందుబాటులోకి వచ్చాయన్నారు. రైతులకు అందుబాటులో ఉండేందుకు ఈ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1500 వరకు రైతు సేవాకేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ జానిమియా, జిల్లా టెక్నికల్ ఏడీఏ వేణుగోపాల్, ఏఓ టెక్నికల్ సునీత, ఏఈఓ ముత్తయ్య,టీఎస్ ఆగ్రో మల్లికార్జున్, సూపర్వైజర్ టీఎస్‌అగ్రోస్, టీఎస్‌ఆగ్రోస్ సూర్యాపేట జిల్లా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ టి.శ్రీనివాస్, ఆగ్రోడీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు
నవతెలంగాణ-తిరుమలగిరి



మండలంలోని తాటిపాముల గ్రామపాతబస్టాండ్ నుండి బండకొత్తపల్లి ఊరికి వెళ్లే రోడ్డుకి ఫార్మేషన్ రోడ్ నిర్మాణానికి తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సీడీపీ నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు చేయించారని బీఆర్ఎస్ యూత్ జిల్లానాయకులు దయాయాదవ్ అన్నారు.బుధవారం రోడ్డు నిర్మాణపనులకు గ్రామస్తులు భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 వందల ఎకరాల వ్యవసాయభూమికి రైతులు ఇదే దారి నుండి వెళ్లాలన్నారు.కొన్నేండ్లుగా ఈ బాటకు మరమ్మతులు లేక రైతులు వాళ్ళ వ్యవసాయ భూములకు వర్షాకాలం వచ్చిందంటే వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.సమస్యను తాను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన రూ.5 లక్షలు మంజూరు చేశారన్నారు.నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు దయాయాదవ్‌తోపాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు చెరుకుసోమయ్య, ఎంపీటీసీ కొర్ల ప్రవీణ్, హైస్కూల్ చైర్మెన్ వంగూరు లింగయ్య,పొట్టి సురేష్, ఫీల్డ్‌అసిస్టెంట్ కాకర్ల రమేష్, కోఆప్షన్ సభ్యులు కందుకూరి కాంతయ్య,వార్డు సభ్యులు కోల మల్లేష్,బాకి స్వామి, నాయినిమహేష్,చెరుకు శ్రీను, కోలయాదగిరి, ఎర్రఅశోక్, పాకయాకన్న,కే.సోమనర్సయ్య, ఎర్రసుధాకర్,ఎస్‌కే.మదార్, యాకుబ్, ఐల సత్తయ్య, నక్కభిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి
నవతెలంగాణ-నాగారం



అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం నాగారం బంగ్లా గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నాగారం బంగ్లా గ్రామానికి చెందిన కన్నెబోయిన నాగమ్మ(46) మూడు రోజులుగా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు.దీంతో విచారణ చేపట్టగా గ్రామ శివారులో ఉన్న బావిలో శవమై తేలింది.మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రావిచెరువులో చేపలు లూటీ
నవతెలంగాణ-పెన్‌పహాడ్

రావిచెరువులో చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు చేపలను లూటీ చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.మండలంలోని మాచారం గ్రామ పరిధిలో గల రావిచెరువులో గల చేపలను కొందరి తప్పుడు ప్రచారాన్ని నమ్మి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు రావిచెరువులోని చేపలను లూటి చేశారు.దీంతో దాదాపుగా రూ.40 నుండి 50 లక్షల రూపాయల విలువ చేసే చేపలు లూటికి గురికావచ్చని కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.చెరువుకు సంబంధించి సొసైటీ సభ్యులు, కాంట్రాక్టర్ ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి గత నెలలో సంబంధిత అధికారుల నుండి మంత్రి చొరవతో తగిన అనుమతులను తెచ్చుకుని చెరువులో ముళ్ల పొదలను తొలిగించి చేపలు పట్టుకునే సమయంలో కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేసి లూటీ జరిగే విధంగా చేశారని, తమని రాజకీయంగా ఎదుర్కొలేక ఇలాంటి చర్యలకు ఒడికట్టారని వాపోయారు.ఇదే విషయమై చెరువు సభ్యులను సంప్రదించగా తమకు తీవ్ర అన్యాయం జరిగిందని, తమ నోటి వద్ద కూడును తప్పుడు ప్రచారాలతో లాక్కున్నారని, పూర్తిగా తమవి చేపల వృత్తి గల కుటుంబాలను, తమ కుటుంబాల ఆకలిని ఎవరు తీర్చాలని ఆవేదన వ్యక్తం చేశారు.



క్రషర్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే
నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఫణిగిరి గ్రామంలో నూతనంగా నిర్మించిన వీఎంఎస్ఆర్ స్టోన్ క్రషర్‌మిల్లును ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో క్రషర్ మిల్లును నిర్మించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు.మిల్లు యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్,నల్లు రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



పిల్లలమర్రి శివాలయాల్లో జిల్లా జడ్జి పూజలు
నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మున్సిపల్‌పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో సూర్యాపేట జిల్లా జడ్జి రాజగోపాల్ దంపతులు బుధవారం ప్రత్యేక పూజలుచేశారు.ఎరకేశ్వర స్వామి, నామేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయాలను సందర్శించారు. దేవాలయాల చారిత్రక చరిత్రను అడిగి తెలుసుకున్నారు.అర్చకులు దేవాలయ చిత్రపటాన్ని అందించి సన్మానించి ఆశీర్వచనం చేశారు. ముందుగా శివాలయ కమిటీ చైర్మెన్ జేరిపోతుల భిక్షం, చెన్నకేశవస్వామి దేవాలయ కమిటీ సభ్యులు రాపర్తి మహేష్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు, మునగలేటి సంతోష్‌శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.



సామూహిక అక్షరాభ్యాసం
నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని అమరవరం గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాలలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జులసుజాతఅంజిరెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ రమేశ్, ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు విజయ్, విశ్వేశ్వరరావు, సోమశంకర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శివాలయంగుడి పనులకు శంకుస్థాపన
నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో నూతన శివాలయంగుడికి బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శంకుస్థాపన చేసి, ప్రత్యేకపూజలు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరిస్తామని ప్రాంతాలు, వర్గాల వారీగా వారి అభివృద్ధిలను గౌరవిస్తుందన్నారు.గ్రామప్రజలంతా ఐక్యమత్యంతో ఆలయనిర్మాణం పూర్తిచేసుకోవాలన్నారు.బీఆర్ఎస్ ప్రభత్వం దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్సమ్మ సర్పంచ్ కీత జయమ్మ గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టణానికి వన్నె తెస్తున్న విష్ణురామ్ సినిమాస్
నవతెలంగాణ-కోదాడరూరల్

ఇప్పటివరకు పెద్దపెద్ద నగరాలకు మాత్రమే పరిమితమైన అన్ని హంగులు కలిగిన మల్టీప్లెక్స్ సినిమా పట్టణానికి వచ్చింది.ఎంతో విశాలమైన ఎయిర్ కండిషన్ ఆడిటోరియం, డాల్బీ సౌండ్ సిస్టం, టూ కే ప్రొజెక్టర్ వంటి అత్యున్నత సాంకేతిక విలువలతో ప్రపంచ స్థాయి అనుభూతిని మనకందించేందుకు విష్ణురామ్ పట్టణంలోని నాగుబండి రామమూర్తి నగర్ నందు విష్ణురామ్ సినిమాస్ ఆదిపురుష్ చిత్రంతో రేపటినుండి ప్రారంభం కానున్నది.హెరీమ్ థియేటర్లు, ఓటీటీ టీవీల వంటి మాధ్యమాల ద్వారా పొందని అనిర్వచనమైన గొప్ప సినిమా వీక్షించే అనుభవాన్ని ఈ థియేటర్లలో ప్రేక్షకులకు అందించబోతున్నామని విష్ణురామ్ సినిమాస్ అధినేత నాగుబండి రంగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు.ఎక్కడో నగరాల్లో మాత్రమే కనిపించే మల్టీప్లెక్స్ థియేటర్ మనకు చేరువగా కోదాడ నందు రావడం చూసి ప్రజలందరూ ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
యాదాద్రిభువనగిరి
4
గురువారం 15 జూన్ 2023



కలెక్టర్‌గా వచ్చి రెండేండ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కటింగ్

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా పమేలా సత్పతి బుధవారంతో రెండేండ్లు పూర్తి చేసుకున్నందున తన చాంబర్లో ఉద్యోగులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు డి శ్రీనివాసరెడ్డి, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది జిల్లా కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రీన్ యాపిల్ అవార్డుపై ప్రభుత్వ విప్ గొంగిడి సునీత హర్షం

నవతెలంగాణ- భువనగిరిరూరల్




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి లండన్‌కు చెందిన గ్రీన్ ఆర్గనైజేషన్ సంస్థ ఇంటర్నేషనల్ బ్యూటీఫుల్ బిల్డింగ్స్ గ్రీన్ యాపిల్ అవార్డు ప్రకటించడం సంతోషంగా ఉందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ క్షేత్రమైన యాదాద్రీశుడి ప్రధానాలయాన్ని ఆరేళ్ళ పాటు స్వయంగా పరిశీలించి అద్భుత నిర్మాణం చేశారు. ఇప్పుడు ఈ క్షేత్రాన్ని ప్రపంచ దేశాల్లోని భక్తులు వచ్చి చూసిన తరువాత ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. దేశంలోనే మొదటిసారిగా ఈ గ్రీన్ అవార్డును యాదాద్రి క్షేత్రం దక్కించుకోవడంతో మరింత ఖ్యాతి పెరిగిందనారు. నిత్యం తెలంగాణాతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు, ఆస్ట్రేలియా, అమెరికా, కెనడా, ఇటలీ, మలేషియా వంటి దేశాలకు చెందిన భక్తులు సైతం అధికంగా దర్శించుకుంటున్నారు. సీఎం కేసీఆర్ ఎంతో కష్టపడి ఆలయాన్ని పునః నిర్మాణం చేసినందుకు భక్తులు సంతోష పడ్డారనీ, దేశంలో ఏ రాష్ట్రంలో కూడ ఏ దేవాలయానికి ఈ అవార్డు రాలేదనీ యాదాద్రి ఆలయానికి రావడం గొప్ప విషయం అన్నారు. యాదాద్రీశుడి ఆలయ అభివృద్ధిలో నాతో పాటు ఆలేరు నియోజకవర్గ ప్రజలు సైతం భాగస్వాములు కావడం అదృష్టవంతులుగా భావిస్తున్నా. స్వయం పాలనలో తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వస్తున్నాయి. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమానికి నిదర్శనం ఈ అవార్డులే సాక్ష్యమన్నారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న అధికారులు

- నవతెలంగాణ కథనానికి స్పందన

నవతెలంగాణ -ఆలేరురూరల్



మండలంలోని మందన పల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనంకు కేటాయించిన ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 894/2, 1.10 గుంటల భూమి,950/2 సర్వేనెంబర్ లో 30 గుంటల భూమి అధికార పార్టీ నాయకులు అక్రమ పట్టా చేసుకున్నారని గత నెల 25న నవతెలంగాణ పత్రికలో ప్రచురించబడింది . ఈ విషయంపై రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు .విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఇంటిపైన ఐటీ దాడులకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని జాగ్జీవన్ రావు చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీజేపీ గ్రాఫ్ రోజు రోజుకు పడిపోతున్న పడిపోతుండటంతో జీర్ణించుకోలేక ప్రజలను తప్పుదోవారి పట్టించడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎంపీల ఇండ్లపై కేంద్ర ప్రభుత్వం ఐటి దాడులు చేయిస్తుందని వారు ఆరోపించారు. ఎవరితో ఎన్ని దాడులు చేయించినా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పైళ్ల శేఖర్ రెడ్డి,మరి జనార్ధన్ రెడ్డి,కొత్త ప్రభాకర్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఎడ్ల రాజేందర్ రెడ్డి, జడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, ఎంపీపీ నరాల నిర్మల , బి ఆర్ ఎస్ నాయకులు గోమారి సుధాకర్ రెడ్డి, అందే శంకర్ , చెన్న మహేశ్, నక్కల చిరంజీవి, నరాల వెంకటేష్ , సుజిత్ పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ :ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పై ఐటీ దాడులను నిరసిస్తూ బుధవారం మండలంలోని వడాయిగూడెం గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చుక్కల శంకర్ యాదవ్, చుక్కల దుర్గయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య, నాయకులు రాసాల రాజు , శెట్టి అశోక్, కోట వెంకయ్య, గొట్టేటి యాదగిరి, నీల ఆంజనేయులు, ఏశబోయిన శ్రీశైలం, శెట్టి శంకర్ , మహిళ అధ్యక్షురాలు నీల భారతమ్మ నాయకులు బబ్బూరి అంజమ్మ వల్లాల బుజ్జమ్మలు పాల్గొన్నారు.

1962 అంబులెన్స్ వాహనం తనిఖీ

నవ తెలంగాణ -భువనగిరిరూరల్



జిల్లాకేంద్రంలో 1962 పశువుల అంబులెన్స్ వాహనాన్ని బుధవారం ప్రాజెక్టు హెడ్ బాగిస్ మిశ్రా, జిల్లా కోఆర్డినేటర్ మండల శ్రీనివాస్ తో కలిసి తనిఖీ చేశారు. పశు సంచార వాహనంలో అన్ని రకాల మందులు పరికరాలు పనితీరు ఎలా ఉందో పరిశీలించారు. మూగజీవాల పట్ల సరియైన శ్రద్ధతో సేవలు అందించాలని భువనగిరి 1962 సిబ్బందికి సూచించారు. జిల్లా ప్రజలు ఉదయం7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిని, పారావేట్ నవ్య, కెప్టెన్ జంగయ్య , పరుశరాములు పాల్గొన్నారు.

గజం సుధాకర్‌కు డాక్టరేట్

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన గజం సుధాకర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగం నుండి డాక్టరేట్ ప్రదానం చేసింది.ప్రస్తుతం సుధాకర్ సికింద్రాబాద్ లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ టవల్ జేబులిటీ (నీపిడెన్),(ఎన్ఐఎంహెచ్) లోని స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగములో గెస్ట్ ఫ్యాకల్టీ గా పనిచేస్తున్నారు.ఆయన ఎడ్యుకేషన్ విభాగంలో "ఇంపాక్ట్ ఆఫ్ కంప్యూటర్ అసిస్టెడ్ ఇంస్ట్రక్షన్స్ ఆన్ లెర్నింగ్ ఫంక్షనల్ వర్డ్స్: యాన్ ఎక్స్పరిమెంటల్ స్టడీ ఎమాంగ్ చిల్డ్రన్ విత్ మైల్డ్ ఇంటలెక్చువల్ డిజేబులిటీ" అనే అంశంపై పరిశోధనా చేసి సమర్పించారు.విద్యా విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. సునీత పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేశారు. అందుకు గజం సుధాకర్ కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆయనను ప్రిపీసార్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్ లు స్నేహితులు,బంధువులు, శ్రేయోభిలాషులు అభినందించారు.తన కుటుంబ సభ్యుల శ్రమ, ప్రోత్సాహం వల్లే డాక్టరేట్ పొందానని గజం సుధాకర్ పేర్కొన్నారు.

ఉత్తమ సేవా పురస్కారం

నవతెలంగాణ -ఆలేరురూరల్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆరోగ్య కార్యక్రమాలు అమలులో ఉత్తమ సేవలు అత్యుత్తమ ప్రతిభలు చూపినందుకు ఆలేరు పీహెచ్‌సీ సెంటర్లో ఆరోగ్య మిత్రులు పనిచేస్తున్న మండలంలోని శర్బనాపురం గ్రామానికి చెందిన మొగులగాని కాటమయ్యకు బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పురస్కార అవార్డు అందుకున్నారు .వారిని పలువురు అభినందించారు.

సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదు



- జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అందని ఇల్లు లేదని, ముఖ్యమంత్రి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి అందిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా భువనగిరి నియోజకవర్గం సంబంధించి బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ దినోత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని ఎకె ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్ కేంద్రాల వైద్య అధికారులకు, ఆరోగ్య కార్యకర్తలకు, జిల్లా ఫుడ్ సేఫ్ ఆఫీసర్ స్వాతి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్వినికుమార్లకు ప్రశంసా పత్రాలు, మెమొంటోల పురస్కారం అందజేశారు. . గర్భిణీ స్త్రీలకు కెసిఆర్ న్యూట్రిషియన్ కిట్స్, అలాగే హెల్త్ అసిస్టెంట్లకు బీపీ పరికరాలు, ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మెన్ మాట్లాడుతూ ఈనెల 2 నుండి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 21 రోజులు జరుపుకుంటున్నామని, ప్రతిరోజూ వివిధ శాఖల ద్వారా నిర్వహించబడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రజలకు వివరిస్తున్నామని, తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చిన తరువాత ఏర్పడిన మార్పులను తెలుపుతున్నామని, ఈ రోజు ఆరోగ్య పండుగ జరుపుకుంటున్నామని అన్నారు. జిల్లా కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నామని, త్వరలో టి హబ్ ఏర్పాటు చేసుకుంటామని, చౌటుప్పల్, ఆలేరులో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసుకుంటున్నామని, జిల్లాలో 80 ఆరోగ్య సబ్ సెంటర్ల భవనాలను 20 లక్షలతో అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ డెలివరీలు పెరగాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, అమ్మఒడి, కెసిఆర్ కిట్స్ అందిస్తున్నారని, రాష్ట్రంలో కంటి చూపు సమస్యతో ఎవరూ బాధపడకూడదని కంటి వెలుగు పథకం రెండు విడుతలుగా నిర్వహించి కంటి పరీక్షలు, అద్దాలు అందించారని, ప్రతి మంగళవారం బీబీనగర్, గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేకంగా మహిళల వైద్యం కోసం ఆరోగ్య మహిళా కేంద్రాలలో సేవలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. త్వరలోనే జిల్లాలోని మిగిలిన ఆరోగ్య కేంద్రాలలో ప్రారంభించనున్నట్టు చెప్పారు. జిల్లా కలక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో 9 సంవత్సరాలలో 35 శాతం నుండి 65 శాతం ప్రసవాల సంఖ్య పెరిగిందని, హైదరాబాదు దగ్గర వున్నా కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెరుగుతున్నాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, వీరవెల్లి ఎంపిటిసిలలిత, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిహెచ్.కృష్ణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు, జిల్లా అధికారులు, హెచ్‌సీ, సిహెచ్‌సీ కేంద్రాల వైద్య సిబ్బంది,ఆయుష్ డాక్టర్లు, ప్యారా మెడికల్, ఆశా, ఏఎన్ఎం సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు

ఆలేరుటౌన్ :తెలంగాణ ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ , వైద్య సేవలు అందిస్తుందని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆరోగ్య, తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆలేరు సామాజిక ఆరోగ్య



కేంద్రంను సందర్శించారు. అక్కడ రోగుల బాగోగులు , ఆరోగ్య పరిస్థితులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు. వైద్యుల పనితీరు బాగుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, పిఎసిఎస్ చైర్మెన్ మొగులగాని మల్లేష్, గుండ్లగూడెం సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మ చైర్మెన్ జల్లి నర్సింహులు, పత్తి వెంకటేష్, పూల శ్రావణ్, ముదిగొండ శ్రీకాంత్, వస్పరి శివకుమార్, దయ్యాల సంపత్, గణేష్, హెమ్మెందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిపై ఐటీ దాడులను ఖండిస్తున్నాం



- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలో శాసనసభకు త్వరలో ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్ర అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల మీద ఐటి దాడులు చేయించడంఅమానుషమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ ఆవేదన వ్యక్తపరిచారు. బుధవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గం నుండి మచ్చలేని మహా నాయకుడని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎదుగుతున్నటు వంటి ఎటువంటి అవినీతి ఆరోపణలు లేని వ్యక్తి అని పేర్కొన్నారు. చాలామంది పేద ప్రజలకు,విద్యార్థులకు ఆర్థికంగా సహాయపడిన వ్యక్తి అని కొనియాడారు. .గ్రామాల అభివృద్ధికి,రైతుల కోసం పూడిన కాలువలను పునర్ వ్యవస్థీకరించడం కోసం తన సొంత డబ్బులను ఖర్చు చేసిన మహావ్యక్తి పైళ్ళ,ఆయన చేస్తున్న వ్యాపారాలు ఎలాంటి అవకతవకలు లేకుండా చట్టబద్ధంగా,నిజాయితీగా నడుపుతారని తెలిపారు.బీజేపీస్వార్థ రాజకీయాల కోసం ఎన్నికల లబ్దికోసం భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మరి జనార్ధన్ రెడ్డి ఆఫీసులపై వ్యాపార సంస్థలపై , ఇండ్లపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయాలనుకోవడం బీజేపీ అవివేకం అన్నారు. బీజేపీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్రంలో ప్రజాదరణ పొందలేక పోతుందన్నారని తెలిపారు. ప్రజలను తప్పుదోవారి పట్టించడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీల ఇండ్లపై కేంద్ర ప్రభుత్వం ఐటి దాడులు చేయిస్తూ అధికారం దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. ఎవరితో ఎన్ని దాడులు చేయించినా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పైళ్ళ శేఖర్ రెడ్డి,మరి జనార్ధన్ రెడ్డి,కొత్త ప్రభాకర్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలోజిల్లా గ్రంథాలయ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్,రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్,మున్సిపల్ చైర్మెన్ ఎడబోయిన ఆంజనేయులు,మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మెన్ పరమేశ్వర్ రెడ్డి,వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య,టౌన్,మండలఅధ్యక్షులు కిరణ్ కుమార్, జనగాం పాండు పాల్గొన్నారు.

12వ తేదీనే చేరుకున్న పుస్తకాలు యూనిఫాం

- 20 వరకు ఇవ్వొద్దని ఆదేశం

నవతెలంగాణ-భువనగిరి

ఇదేమి విచిత్రమో గాని విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు విద్యాలయాలకు చేర్చామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ఆ పుస్తకాలను యూనిఫామ్స్ ను ఈ నెల 20వ తేదీన విద్యా దినోత్సవం వరకు నిలిపివేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. విద్యార్థులు పాఠశాలకు వస్తున్న ఇవ్వడానికి ప్రభుత్వ ఆదేశాలు అడ్డు వస్తుండడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని విద్యాలయాల ఉపాధ్యాయులు వాటిని అందజేయడం లేదు. పుస్తకాలు లేకపోవడంతో వారు విద్యా బోధన చేయడం లేదు. 8 రోజులపాటు పిల్లలు ఆడుతూ పాడుతూ ఉండవలసిందేనా ప్రచారం నిమిత్తమే నిలిపివేశారు. ఈనెల 19వ తేదీ వరకు దశాబ్ది ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా నడుస్తుండడతో ఆ తదుపరి 20వ తేదీ నాయకుల చేత ఇవి అందించడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ప్రైవేటు పాఠశాలలు ఇప్పటికే విద్యాబోధన చేస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దీంతో వెనుకబడే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో అంతంత మాత్రంగా కొనసాగుతున్న చదువులు మరింత వెనుకబడే అవకాశం ఉంది. పాలకులు ఇప్పటికైనా వెంటనే పుస్తకాలు యూనిఫామ్స్ అందించే విధంగా కృషి చేయాలని పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

బాధిత రైతులను పరామర్శించిన ఎంపీ

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



జిల్లాకేంద్రంలో బుధవారం ట్రిబుల్ ఆర్ జైలుకు వెళ్లివచ్చిన రైతులను బుదవారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించి, మాట్లాడారు. డీసీపీ వెంటనే రాయగిరి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం చెప్పినట్లు డీసీపీ మాట్లాడడం కరెక్ట్ కాదనారు. అధికార పార్టీ నాయకులు రేపటి నుంచి ఈ ప్రాంతంలో ఎలా తిరుగుతారో చూస్తానని అన్నారు. పోలీసులు అధికారులరా ప్రభుత్వం మాటలు విన్నకండి..కేసీఆర్ ప్రభుత్వం ఉండేది ఇంకా ఆరునెలల మాత్రమే అని జోస్యం చెప్పారు. డీసీపీ స్టేట్మెంట్ విత్ డ్రా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పల్లెర్ల యాదగిరి, అవిశెట్టి పాండు యాదవ్, నాయకులు పిట్టల బాలరాజు, ఎలిమినేటి కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పోశారు.. ఇరుపక్కల మట్టి పోయడం మరిచారు



నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని మందనపల్లి గ్రామంలో మూడు నెలల క్రితం రూ.15 లక్షలతో సీసీ రోడ్డును నిర్మించారు.కానీ రోడ్డుకు ఇరుపక్కల మట్టి పోయడం కాంట్రాక్టర్ మరిచారు. నిత్యం ఈ రోడ్డు వెంబడి వాహనాలు అత్యధికంగా వెళుతూ ఉంటాయి. మట్టి పోయకపోవడంతో ప్రజలకు ,వాహన దారులకు ఈ రోడ్డు ఇబ్బందిగా మారింది. ఈ విషయంపై గ్రామ యువకులు కొన్ని రోజులుగా సర్పంచికి విన్నవిం చినా ఫలితం లేదు. గ్రామ ఉపసర్పంచ్ ను అడగగా రోడ్డు పోసిన కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి అడగమని సమాధానం ఇచ్చారు .ఈ విషయంపై ఇంకా ఎవరికి చెప్పాలి అని సందిగ్ధంలో యువకులు ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోసి ప్రజల అవస్థలు తీర్చాలి.



ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా ఉంది.

కుర్రి నరేందర్. గ్రామస్తుడు

సీసీ రోడ్డు వెంబడి వెళ్లి వేరే దారి వెళ్లాలంటే సీసీరోడ్డు ఎక్కాలి కానీ మట్టి లేకపోవడంతో చుట్టూ తిరిగే కొత్త సీసీ రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి ఉంది. వెంటనే రోడ్డుకు ఇరువైపులా మట్టి పోస్తే ప్రయాణం సాఫీగా సాగుతుంది.

ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోవడం లేదు.

పూర్మ భాస్కర్ గ్రామస్తుడు



మూడు నెలల నుండి సీసీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయాలని గ్రామ సర్పంచ్ కు ఉపసర్పంచ్ కు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదు, సీసీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్‌ను అడగమని సమాధానం చెబుతున్నారు ఇప్పటికైనా పై అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డుకు ఇరు పక్కల మట్టి పోయించాలి.

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారులు అన్ని చర్యలూ తీసుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ -భువనగిరి రూరల్



త్వరలో రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యక్రమాలను పూర్తిచేసే అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. బుధవారం ఆయన డీజీపీ అంజని కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు అధికారులతో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పకడ్బందీగా రెండో విడత ఓటరూ జాబితా రూపకల్పన కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక తయారు చేయాలని సూచించారు. పోలీసు డైరెక్టర్ జనరల్ అంజనీ కుమార్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పకడ్బందీ బందోబస్తు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, పక్కా ప్రణాళికతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా అడిషనల్ కలెక్టరేట్ డి శ్రీనివాస్ రెడ్డి, ఏసిపి నర్సిరెడ్డి, ఇన్చార్జి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ సురేష్ పాల్గొన్నారు.



ఉత్తమ సేవకురాలిగా ఆశా కార్యకర్త వాణి

ఆలేరుటౌన్:ఆలేరు పట్టణంలోని ఆశా కార్యకర్త మాదాసు వాణిని ఉత్తమ సేవకురాలుగా గుర్తిస్తూ మండల కేంద్రంలో బుధవారం సోమిరెడ్డి గార్డెన్ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య, ఏహెచ్‌సీ, పీహెచ్‌సీ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా కంఠమహేశ్వర సురమాంభల విగ్రహా ప్రతిష్ట

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండలపరిధిలోని తంగేళ్ళగూడెం గ్రామంలో నిర్మించిన శ్రీశ్రీ కంఠమహేశ్వర ఆలయంలో కంఠమహేశ్వర, సూరమాంబ, సర్వాయి పాపన్న, కౌడైన్య మహర్షిల విగ్రహల ప్రతిష్ఠ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో అలరించారు. అనంతరం మంత్రి జగదీశ్రెడ్డి సహకారంతో ఏర్పాటు చేసిన అన్నదానం అట్టహాసంగా నిర్వహించారు.గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

విద్యార్థులకు సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-తిరుమలగిరి

సామూహిక అక్షరాభ్యాసం లో బాగంగా బుధవారం మాలిపురం యూపీఎస్పాఠశాలలో విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆ స్కూల్ హెచ్ఎం మారయ్య మాట్లాడారు.ఉన్నతస్థితికి చేరుకోవడానికి ఏకైక మార్గం చదువు మాత్రమేనన్నారు.విద్యార్థులు ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరు కావాలని కోరారు.పాఠశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు,నూతన మెనూ కూడా అందిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆనందభాస్కర్,చక్రునాయక్, అంజయ్య,అజయ్ కుమార్,భాస్కరరావు, చంద్రకళ,పద్మావతి తల్లితండ్రులు పాల్గొన్నారు.



పజ్జూరి సత్తెమ్మ ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-మోతె

సీపీఐ(ఎం) సీనియర్ నాయకురాలు పజ్జూరి సత్తెమ్మ ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరూ కృషి చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు అన్నారు.బుధవారం మండలపరిధిలోని రాఘవాపురం గ్రామంలో సత్తెమ్మ సంతాప సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.సత్తెమ్మ భర్త భద్రయ్య పార్టీ మండల కమిటీ సభ్యునిగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకునిగా పనిచేసే అనేక గ్రామాల్లో భూమి కూలి ఉద్యమాలను నిర్వహించారన్నారు.భద్రయ్య ఆశయాన్ని ముందుకు తీసుకెళ్తూ సత్తెమ్మ పార్టీ సభ్యురాలుగా ఉంటూ పార్టీ, ప్రజాసంఘాలలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తుందన్నారు. ఆమె మరణం సీపీఐ(ఎం) పార్టీకి తీరని లోటన్నారు. అనంతరం ఆమె చిత్రపటానికి పూలమాలలేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు కిన్నెర పోతయ్య, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగుమధు చేగువేరా, పార్టీ సానుభూతిపరులు బుర్రాజు లింగయ్య, మట్టిపల్లి గంగయ్య, ఉపసర్పంచ్ పజ్జూరిరేణకశ్రీశైలం, పార్టీ గ్రామ కార్యదర్శి బూడిద లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఉత్తమ అవార్డు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి ప్రాథమికవైద్య ఆరోగ్య కేంద్రానికి ఉత్తమ అవార్డు వచ్చినట్లు ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి తెలిపారు. బుధవారం దేవరకొండ పట్టణంలో వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకల సందర్భంగా నేషనల్ క్వాలిటీ అసూరెన్స్ స్టాండర్డ్ విభాగం క్రింద గత మూడు సంవత్సరాలుగా ప్రజలకు వైద్య సేవలు అందించినందున జిల్లా స్థాయిలో కొండమల్లేపల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రానికి ఉత్తమ అవార్డు వచ్చినట్లు తెలిపారు. బుధవారం దేవరకొండలో మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ నాయక్, ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, జిల్లా అధికారుల చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంస పత్రాన్ని డాక్టర్ ఉషారాణి కొండ మల్లేపల్లి వైద్య ఆరోగ్య కేంద్రం సిబ్బందికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాటా డారు. ఈ సందర్భంగా బెస్ట్ ఫార్మసిస్ట్గా కే.లక్ష్మయ్య, ఉత్తమ ఏఎన్ఎంగా సునీత, ఉత్తమ ఆశగా జ్యోతిలకు ప్రశంస పత్రాలను అందజేశారు.



అర్హులకు 'డబుల్' ఇండ్లు దక్కేంత వరకూ పోరాటం కొనసాగిస్తాం

మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్పద్మావతి

నవతెలంగాణ-మోతె

అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు దక్కేంతవరకు అఖిలపక్ష పార్టీలను కలుపుకొని పోరాటాలు ఉధృతం చేస్తామని కోదాడ మాజీ శాసన సభ్యురాలు ఉత్తమ్ పద్మావతి అన్నారు.బుధవారం అర్హులైన పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ధర్నాకు ఆమె సంఘీభావం ప్రకటించి మాట్లాడారు.మోతె మండలంలో రావిపహాడ్, అప్పన్నగూడెం,విభలాపురం, నాగయ్యగూడెం గ్రామాలలో నిర్మించిన150 ఇండ్లను అర్హులకు ఇవ్వకుండా అర్హత లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడంలో ఆంతర్యం ఏంని ప్రశ్నించారు.ఈ నాలుగు గ్రామాలలో దళితులు, బడుగు ,బలహీన వర్గాలు, వికలాంగులు ,ఒంటరి మహిళలు ఉన్నారన్నారు.వారికి కాకుండా వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలాలు ,ఇండ్లు ఉన్నవారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎందుకు ఇచ్చారో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.అప్పన్నగూడెం గ్రామంలో లబ్దిదారుల లిస్టు ఫైనల్ కాకుండా చాలామంది అక్రమంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆక్రమించుకొని అందులో నివాసం ఉంటున్నారని, అధికారులు వారిని వెంటనే ఆ నివాసాల నుండి తొలగించి అక్రమంగా చొరబాటుకు పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.రేషన్ కార్డులు సైతం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎలా ఇచ్చారని అధికారులను ప్రశ్నించారు.ఏడాదికాలంగా 'డబుల్' ఇండ్ల సమస్యలపై ప్రజలు వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్న స్థానిక ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్, అధికారులు పట్టించుకోవడంలేదని ఆరోపించారు.ఇండ్లు సాధించేంతవరకు అఖిలపక్షాలు, ప్రజాసంఘాలను కలుపుకొని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు.ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎండలో పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు.అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డీటీ సోమపంగ సూరయ్యకు అందజేశారు. తెలంగాణ వ్యవసాయ



కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెట్టి సైదులు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు,కొలిశెట్టి యాదగిరిరావు, తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వినోద్నాయక్ ,ధనియాకుల శ్రీకాంత్ వర్మ ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి, మండల నాయకులు ముదిరెడ్డి మధుసూదన్రెడ్డి, కోట సుధాకర్రెడ్డి, కోట మధుసూదన్రెడ్డి,సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మండల కార్యదర్శి ములుకూరి గోపాల్రెడ్డి, బీఆర్ఎస్మండల నాయకులు సోమగాని జానకిరాములు,బండారు ప్రభాకర్రెడ్డి,బోళ్ల వెంకటరెడ్డి, డీవైఎఫ్ఐ మండల అధ్యక్షులు వెలుగుమధు చేగువేరా ,సిపిఎం మండల కమిటీ సభ్యులు నాగం మల్లయ్య ,చర్లపల్లి మల్లయ్య, ములుకూరి మణెమ్మ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ మండల అధ్యక్షులు బొర్రాజు ఎల్లయ్య, మండల ప్రధానకార్యదర్శి వీరమల్ల వెంకట్ ,నాయకులు పెరుమాండ్ల ఎల్లయ్య ,చాపల మల్లిక ,విజయ, కంచం లక్ష్మి, కల్లేపల్లి సుగుణమ్మ, అక్కి నపల్లి నాగలక్ష్మి,గోపి,రమణ,మోత్కూరి రేణుక, పొడపంగినగేష్,ఇట్టమల్ల మాణిక్యమ్మ, ఉప్పమ్మ,ఏపూరు అనూష తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలో అక్షరాభ్యాస కార్యక్రమం

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో బుధవారం మూడు సంవత్సరాల నిండిన చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ అయితగోని అండాలు,చిన్నారులు, చిన్నారుల తల్లిదండ్రులు, తదితరులు, పాల్గొన్నారు.

కాంగ్రెస్లో చేరికలు

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండలం శివన్న గూడ గ్రామ పంచాయతీ పరిధిలోని 200 మంది బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తలు బుధవారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గ ఇంచార్జ్ చలమల్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ముద్దం నరసింహగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నక్క తిరుపతయ్య, ఉపాధ్యక్షులు సుధాకర్రావు, ప్రధాన కార్యదర్శులు సిద్దాపురం జంగయ్య, మాధవన్, కృష్ణయ్య కోశాధికారి కొట్టం శ్రీనివాస్, మహిళా అధ్యక్షురాలు అనిత, అలెగ్జాండర్, ఎస్సీ సెల్ అధ్యక్షులు సిరిపంగి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ లపంగి వజ్రమ్మ సాగర్, చిట్యాల రంగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



హోటల్ను ప్రారంభించిన శాసనమండలి చైర్మెన్

నవతెలంగాణ-దేవరకొండ

పట్టణంలోని కల్వకుర్తి రోడ్డులో మన ఊరి హోటల్ను బుధవారం శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. వారి వెంట మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్ల గాసు జాన్ యాదవ్, జెడ్పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ వ డిత్య దేవేందర్ నాయక్, సిరందాసు కృష్ణయ్య, కౌన్సిలర్ జయప్రకాష్, పొన్నబోయిన సైదులు, బిక్కు నాయక్, నిర్వాహకులు మంగులాల్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేసిన సర్పంచ్

నవతెలంగాణ-మాడుగులపల్లి

మండలంలోని పాములపహాడ్ గ్రామానికి చెందిన నిరుపేద సలికొలిమి సత్యం గత కొంతకాలంగా పక్షవాతానికి గురై కదలలేని స్థితిలో ఉన్న విషయం తెలుసుకున్న సర్పంచ్ లక్ష్మీ నరేందర్రెడ్డి ఆయన కుటుంబానికి బుధవారం ఒక నెల సరిపడు బియ్యం, సరుకులు ఇప్పించి ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ యాతం కళింగరెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు చింతకాయల సైదులు, బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నూతన వధూ-వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే భగత్

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని చింతపల్లి తాండ గ్రామానికి చెందిన జాటావత్ రంగా-లక్ష్మి కుమారుడు నరేందర్, రేణుక వివాహ వేడుక మహోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే నోముల భగత్ హాజరై బుధవారం నూతన వధూ-వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ అబ్బిడి కృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు కర్ణ బ్రహ్మారెడ్డి, యూత్ అధ్యక్షులు మెండే సైదులు, శివాజి, ఉప సర్పంచ్ కొండల్, రమావత్ శ్రీకర్, రమావత్ రవి నాయక్, రతన్, కృష్ణ, జెంగయ్య, రమేష్, లింగయ్య, పనిందర్ తదితరులు పాల్గొన్నారు.

వివాహా వేడుకలో మన్నెం రంజిత్యాదవ్

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని బసిరెడ్డిపల్లి గ్రామానుకి చెందిన రావుల రమేష్ యాదవ్ తమ్ముడు పరమేష్ యాదవ్-కీర్తనల వివాహానికి బుధవారం బీఆర్ఎస్ రాష్ట్రనాయకులు మన్నెం రంజిత్యాదవ్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో గ్రామం సర్పంచ్ నరాల కొండయ్య, మాజీ ఎంపిపి కురాకుల అంతయ్య యాదవ్, గ్రామ పెద్దగొల్ల కోటయ్య, ఎర్రబెల్లి మాజీ ఎంపిటిసి మన్నెం శేఖర్ యాదవ్, ఈసురాజు రవి, వార్డు మెంబర్ రమణయ్య, వెంకటేశ్వర్లు, కట్టెబోయిన వెంకటయ్య, శంకర్ తదితరులు ఉన్నారు.

బూరుగు సైదులుకు ఉత్తమ ఆరోగ్యమిత్ర అవార్డు

నవతెలంగాణ-నల్లగొండ

తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా బుధవారం జిల్లాకేంద్రంలోని లక్ష్మీ గార్డెన్లో జరిగిన వైద్య ఆరోగ్య దినోత్సవంలో జిల్లా కేంద్ర ప్రభుత్వాసుపత్రిలో ఆరోగ్యశ్రీ విభాగంలో పనిచేస్తున్న బూరుగు సైదులు ఉత్తమ ఆరోగ్యమిత్ర అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అందజేశారు. ఈ అవార్డు రావడం వల్ల ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ కొండలరావు, మున్సి పల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, ఆస్పత్రి సూపెండెంట్ లచ్చు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.





చిన్నారి ఐశ్వర్యను ఆశీర్వదించిన పలువురు ప్రముఖులు

ఆలేరు టౌన్: ఆలేరు పట్టణంలో బుధవారం నవతెలంగాణ దినపత్రిక విలేఖరి యేలుగల కుమారస్వామి సోదరుడు , యేలుగల మధుసూదన్ , మమత ల కుమార్తె చిన్నారి ఐశ్వర్యను రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు గొంగిడి సునీత, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు,జిల్లా జడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్, బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్, ఉమ్మడి నల్లగొండ,ఖమ్మం, వరంగల్ జిల్లాల ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సుధాగాని హరిశంకర్ గౌడ్, పంజాల వెంకన్న గౌడ్, శ్రీ రామకృష్ణ విద్యాలయం కరస్పాండెంట్ బండిరాజుల శంకర్, ఆర్టిఏ సభ్యులు పంతం కృష్ణ, ఆలేరు కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిరిగిరి విద్యాసాగర్, నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు పల్లె సంతోష్ గౌడ్, పలువురు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు, నియోజకవర్గస్థాయి చెందిన పలువురు ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు హాజరై అక్షింతలతో ఆశీర్వదించారు. శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యేలుగల లింగమూర్తి, చింతపండు వెంకటేష్, యేలుగుల ఆంజనేయులు, ఉ ట్లపల్లి మల్లయ్య ,పత్తి రాములు, యేలుగల పాపయ్య,ఆకుల వెంకటేష్, వడగం వెంకటేష్, లక్కాకుల శ్రీను,జల్లి మల్లయ్య, జల్లి కనకయ్య, తాడెం యాదగిరి, పత్తి సతీష్, భానూరి సాయికుమార్, ఎలుగల శ్రావణ్ కుమార్ , గాండ్ల సంపత్,గాండ్ల రమేష్,యేలుగల సాత్విక్ దేవ్, యేలుగల సాహిత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆటో యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఐలయ్య

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు పట్టణ కేంద్రంలో ఓం శ్రీ సాయి ఆటో యూనియన్ కార్యాల యన్ని బుధవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పట్టణ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఎంఏ .ఎజాస్, సింగిల్ విండో డైరెక్టర్ కట్టగుమల సాగర్ రెడ్డి , ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ నీలం వెంకటస్వామి, కాంగ్రెస్ జిల్లా సెక్రెటరీ వల్లేపు ఉప్పలయ్య,యాదగిరిగుట్ట మండల అధ్యక్షుడు కానుగు బాలరాజ్ ,ఎన్ఎస్యు ఐ , యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలరాజు జన్మదిన వేడుకలు

నవతెలంగాణ- ఆలేరు రూరల్

మండలంలోని కొలనుపాక గ్రామానికి చెందిన వార్డు సభ్యులు గుర్రాల బాలరాజు జన్మదిన వేడుకలను సోమేశ్వర టెంపుల్ ఆవరణంలో ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మామిడాల అంజయ్య, వార్డు సభ్యులు తొడేటి నరేందర్, జంగా పరశురాములు ,నాయకులు గుర్రాల బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన హరి శంకర్ గౌడ్

నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని కొల్లూరు గ్రామంలో కేసీఆర్ ఫంక్షన్ హాల్ లో జంపాల చందు ,పిల్లల మరి శృతి నూతన వధూవరులను బీజేపీ రాష్ట్ర నాయకులు సుదగాని హరి శంకర్ గౌడ్ బుధవారం ఆశీర్వదించారు .ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోటగిరి జయమ్మ ,మాజీ వైస్ ఎంపీపీ కోరుకొప్పుల కిష్టయ్య, మాజీ సర్పంచ్ పిల్లలమర్రి శంకరయ్య నాయకులు ఆకుల స్వామి,శ్రీధర్, అంబాల హరీష్ తదితరులు పాల్గొన్నారు.

ట్రిబుల్ ఆర్ బాధితులకు పరామర్శ

భువనగిరిరూరల్ :ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పుకోసం ఉద్యమిస్తూ ప్రభుత్వ అక్రమ కేసులకు14 రోజులు రిమాండ్ తర్వాత బెయిల్ పై విడుదలైన గడ్డమీది మల్లేష్,పల్లెర్ల యాదగిరి,అవిశెట్టి నిఖిల్,మల్లెబోయిన బాలనర్సింహ లను బుధవారం బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి శ్యామ్ సుందర్ రావు పరామర్శించారు. వారికి ఉంటామని బారోసానిచ్చి నాయకులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల నర్సింగరావు,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అశోక్,జిల్లా కార్యదర్శి కొండం ఉపేందర్ గౌడ్,భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ,భువనగిరి పట్టణ ఉపాధ్యక్షులు ఈదులకంటి మనసా కరుణాకర్ గౌడ్ పాల్గొన్నారు.

తిమ్మాపురం గ్రామంలో బడిబాట

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని బిఎన్ తిమ్మాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులకు బుధవారం సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థుల కు ఎంపిటిసి ఉడుత శారదా ఆంజనేయులు ఉచితంగా నోటు పుస్తకాలు పలకలు సామగ్రిని అందజేశారు.విద్యార్థులకు నోటు పుస్తకాలు సామగ్రి అందజేస్తున్న ఎంపిటిసి కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల దర్శన్ రెడ్డి మాజీ సర్పంచ్ రావుల నందు, స్కూల్ వైస్ చైర్మన్ పిన్నం శ్రీలత, అధ్యాపకులు కెవిఎస్ చూడాలని, సిహెచ్ హెనిత, ఏ రోజా రాణి, పి గోపినాథ్, అంగన్వాడీ టీచర్ ఇందిర అన్నెపు వెంకటేష్ పాల్గొన్నారు.

ఫ్యాషన్ ప్లస్ మోటార్ సైకిల్‌ను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ సునీత



నవతెలంగాణ -ఆలేరుటౌన్

ఆలేరు పట్టణం లోని శ్రీ గణేశ మోటార్స్ షోరూం లో బుధవారం ఫ్యాషన్ ప్లస్, బైక్ ను, రాష్ట్ర ప్రభుత్వ విప్పు, శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి చేతుల మీదుగా కొత్త వర్షన్ బండిని షోరూం ప్రొపరేటర్ నిర్వాహకులు ఇమ్మడి భీమ్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. సేవలు కస్టమర్లు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం గొంగిడి సునీత చేతుల మీదుగా కస్టమర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గణేష్ మోటార్స్ షోరూం, ప్రొప్రైటర్ ఇమిడి భీమిరెడ్డి, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య , కౌన్సిలర్ బేతి రాములు,.పత్తి వెంకటేష్,. అమర్ ఐలయ్య , మహేష్ , గణేష్ మోటార్స్ సిబ్బంది కస్టమర్లు పాల్గొన్నారు.

మహితకు తొలిప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీట్



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణానికి చెందిన మొరిగాడి మహిత ప్రయత్నంలోనే ఎంబీబీఎస్ సీటు సాధించిఘనత సాధించింది. బుధవారం వెలువడిన అల్ ఇండియా స్థాయిలో విడుదల అయినా నీట్ పరీక్ష ఫలితాలో(ఎంబిబిఎస్)507 మర్కులు సాడించింది. తమకుతూరు తొలిప్రాయత్నంలోనే సీట్ సాధించడం పట్ల మొరిగాడి మహేష్ శారదా సంతోషం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా గా మొరిగాడి మహిత మాట్లాడుతూ విజయానికి సహకరించిన ఉపాధ్యాయులకు ,అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపారు.

ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ -అడ్డగూడూర్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో రోగులకు పండ్లు, బ్రెడ్లు అందజేశారు. ఆరోగ్య కేంద్రాన్ని మామిడి తోరణాలతో అలంకరించి ఆశ వర్కర్లు కోలాటం వేస్తూ ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి వైద్యాధికారి నిఖిల్ , పీహెచ్ఎన్ శారద , సీనియర్ అసిస్టెంట్ వెంకట రమణారెడ్డి , ఏఎన్ఎం లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



ఆలేరురూరల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా మండలంలోని శారాజపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు డాక్టర్ నవీన్ కుమార్ రోగులకు గర్భిణీ స్త్రీలకు పండ్లు బుధవారం పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఘనంగా వైద్య ఆరోగ్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం అనుజ ,శ్రీలత ,కవిత గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుని కూతురు వివాహానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూర్ ఉన్నత పాఠశాల 2002-03 ఎస్ఎస్ సీ బ్యాచ్ స్నేహితుడు చిర్రబోయిన నరేందర్ మృతి చెందగా అతని కూతురు వివాహానికి తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. ఎస్ఎస్ సీ బ్యాచ్ స్నేహితులు అందజేసిన రూ. 17వేల ఆర్థిక సహాయాన్ని బుధవారం మోత్కూర్ లోని ఓ ఫంక్షన్ హాల్ లో వివాహం జరగక తోటి స్నేహితులు వివాహానికి హాజరై నరేందర్ కూతురు అనూషకు రూ. 17వేల సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ఒర్సు గోపాల్, జిట్ట నరేష్, బండారు వెంకటేష్, బుషిపాక బందయ్య, అవిశెట్టి యాదగిరి, కూరెళ్ళ కృష్ణ, బాసాని సంతోష్, అంబటి ఆంజనేయులు పాల్గొన్నారు.

బీసీ కులాల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో జాప్యం తగదు

నవతెలంగాణ - రాజాపేట

బీసీ కులాలకు లక్ష రూపాయల రుణాల మంజూరు నేపథ్యంలో బీసీ కులాల ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడంలో రెవెన్యూ అధికారుల అలసత్వాన్ని నిరసిస్తూ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ నేతృత్వంలో బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. అనంతరం తహసిల్దార్ పొదిల్ల రవికుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులం,ఆదాయం ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి సంబంధిత పత్రాలు సకాలంలో అందించకపోతే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఇ ఎఫ్ నాయకులు ఇంజ మహేష్, బీసీ సంక్షేమ సంఘం నేతలు యాదగిరి, జానకి రాములు, వెంకటేష్, సుధాకర్, రాజేష్, నాగరాజు, వివిధ కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) నాయకురాలు జూపల్లి రాధా వర్ధంతి

నవ తెలంగాణ -భువనగిరి రూరల్

మండలంలోని అనాజిపురం గ్రామ సీపీఐ(ఎం) నాయకురాలు జూపల్లి రాధా నాలుగో వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి బుధవారం ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామంలోని అనేక సమస్యల పై చేసిన పోరాటాల్లో రాధ పాత్ర మరువలేనిదని విద్యా కమిటీ చైర్మన్‌గా స్కూల్ డెవలప్‌మెంట్ కోసం కృషి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎదునూరి ప్రేమలత మల్లేష్ ,ఎంపీటీసీ గునుగుంట్ల కల్పన శ్రీనివాస్ , మాజీ సర్పంచ్ బొల్లెపల్లి కుమార్, ఉప సర్పంచ్ మైలారం వెంకటేష్, పార్టీ గ్రామశాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు 1శాఖ కార్యదర్శి ఎదునూరి వెంకటేష్, వార్డుమెంబెర్స్ పిట్టల వెంకటేష్ ,మామిడాల శ్రీనివాస్, నాయకులు కదారి క్రిష్ణ, బోల్లేపల్లి వెంకట స్వామి, కడారి పోశాలు,ఆకుల భిక్షపతి,కుటుంబ సభ్యులు భర్త సత్తయ్య, కొడుకు కోడలు వెంకటేష్ పూజిత ,నవీన్ మరియు కవిత,సువర్ణ, సిద్దమ్మ, అండాలు, పద్మ, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పుస్తకాలు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ -భువనగిరిరూరల్

నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలో పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న పాఠశాల యజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏబీవీపీ ఆధ్వర్యంలో డీఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి టౌన్ కమిటీ మెంబర్ సామల సాయి కుమార్ ,కార్యకర్తలు ప్రవీణ్, విశాల్ రెడ్డి పాల్గొన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాలు అందజేత

వలిగొండ:శాఖ గ్రంథాలయానికి కవి, రచయిత పొరుపల్లి నర్సింహ రూ.2 వేల విలువచేసే సాహిత్య జీవితచరిత్రల పుస్తకాలను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ చైర్మెన్ పబ్బు వెంకటరమణకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతీ యువకులు శ్రద్ధగా పుస్తకాలు చదువుతూ విజ్ఞానం పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సరిత, జ్యోతి, కీర్తన, పల్లవి, కాంతి, రాఘవేందర్ పిట్టల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

అసాధ్యాన్ని సుసాధ్యం చేసిన కేసీఆర్

•ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-మర్రిగూడ

తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే అభివృద్ధి జరగడం అసాధ్యం అన్న పనిని ముఖ్యమంత్రి కేసీఆర్ గత తొమ్మిది సంవత్సరాలలోనే అనేక సంక్షేమ పథకాలు చేపట్టి సుసాధ్యం చేసి చూపించాడని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి కొనియాడారు. మర్రిగూడ మండల కేంద్రంలోని ముప్పై పడకల ప్రభుత్వ ఆస్పత్రిలో బుధవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా డాక్టర్‌ల ఫోరం మునుగోడు నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి అధ్యక్షతన నిర్వహించిన ఆరోగ్య దినోత్సవం వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి, నాంపల్లి ఎంపీపీ ఏడు దొడ్ల శ్వేత రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ పాశం సురేందర్‌రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ జగదీశ్వర్, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు సురిగి యాదయ్యగౌడ్, ఎంపీటీసీల పోరం రాష్ట్ర అధ్యక్షులు ముడిగ సత్తయ్య, దళిత బంధు జిల్లా



డైరెక్టర్ లపంగి నరసింహ, నాంపల్లి రైతుబంధు సమితి కన్వీనర్ ఏడు దొడ్ల రవీందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశం, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జే. వెంకటేశ్వరరావు, మర్రిగూడ సర్పంచ్ నల్ల యాదయ్య, ఆస్పత్రి సూపరిండెంట్ రాజేష్, వైద్యులు దీపక్, తరుణ్, తదితరులు, పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-దేవరకొండ

ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక పల్లా పర్వత్ రెడ్డి భవన్‌లో ఏఐఎస్‌ఎఫ్ డివిజన్ కమిటీ సమావేశంలో మాట్లాడారు. పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో కనీసం పాఠశాలలో మౌలిక సదుపాయాలు లేకపోవడం వలన విద్యార్థుల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ విద్యను పేద వర్గాల విద్యార్థులును దూరం చేసేందుకు కుట్రలో భాగంగానే పాఠశాలల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు చొరవ చూపించట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల అవరణలో పాఠ్య పుస్తకాలు యూనిఫాం, టై-బెల్టు, షూస్ అమ్ముతు విద్య వ్యాపారం చేస్తు అదే విధంగా నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తూ ఒక వైపు అధిక ఫీజులు వసూలు చేస్తూ పేద విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్‌ఎఫ్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సురిగి వినయ్, బొడ్డుపల్లి అర్జున్, డివిజన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి షేక్ శంశోద్దిన్, డివిజన్ సహాయ కార్యదర్శి పెనివెల్లి శివ, కోశాధికారి వట్టేపు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు మెరుగైన వైద్య సేవలు కరువు

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గంలోని ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు కరువైయ్యాయని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్న ప్రభుత్వం నియోజకవర్గంలో ప్రభుత్వ ఆసుపత్రులను ఏమాత్రం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నకిరేకల్ పట్టణంలోని 30 పడకల ఆస్పత్రిని వంద పడకల ఆసుపత్రిగా స్థాయి పెంచిన నేటికీ ఆ స్థాయిలో వైద్య సేవలు అందడం లేదన్నారు. రామన్నపేటలో ఉన్న ఏరియా ఆసుపత్రి వర్షం వస్తే ఆ పరిస్థితి చెప్పలేమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ ఆసుపత్రులను ప్రక్షాళన చేసి రోగులకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పేదల వద్దకే కార్పొరేట్ స్థాయి వైద్యం

నవతెలంగాణ-దేవరకొండ

పేదల వద్దకే కార్పొరేట్ స్థాయి వైద్యం అందుతుందని ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. బుధవారం వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా దేవరకొండ పట్టణంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లను, ప్రసవించిన వారికి కేసీఆర్ కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్ రావు, జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్‌గౌడ్, వైస్ చైర్మెన్ రహత్ అలీ, మండల అధ్యక్షులు టీవీఎం.రెడ్డి, వెల్లుగురి వల్లపురెడ్డి, తోటకురి పరమేష్, జయప్రకాష్ నారాయణ, తౌఫిక్ ఖాద్రీ, బొడ్డుపల్లి డీసీహెచ్ఓ మాతృనాయక్, డాక్టర్ రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పత్తి గింజలను అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు

నవతెలంగాణ-కేతపల్లి

పత్తి గింజలు అధిక ధరలకు అమ్మినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని కేతపల్లి మండల వ్యవసాయ అధికారి బీ.పురుషోత్తం అన్నారు. కేతేపల్లి మండల పరిధిలోని పళ్ళు ఎరువుల దుకాణాలను పరిశీలించారు. ఈ ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ రైతులు పత్తి విత్తనాలు కొనే క్రమంలో ఏ డీలర్ షాపు దగ్గరకైనా వెళ్ళినప్పుడు మీకు పత్తి పాకెట్ ధర ఎంఆర్పీ ధర కంటే ఎక్కువ ధర చెప్పినట్టయితే అట్టి డీలర్ మీద శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. కాబట్టి రైతులు దయచేసి ఎక్కువ ధర పెట్టి పత్తి ప్యాకెట్లు కొనవద్దన్నారు. పత్తి విత్తనాలు కొనేటప్పుడు రసీదులు కచ్చితంగా తీసుకొని భద్రపరుచుకోవాలని సూచించారు.

మృతుని కుటుంబానికి సంతాపం

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని మర్రూరు గ్రామానికి చెందిన ఎండీ. మహమ్మద్ అలీ తండ్రి అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట టీపీసీసీ ప్రతినిధి నకిరేకంటి ఏసు పాదం, సింగిల్ విండో మాజీ చైర్మన్ గార్లపాటి రవీందర్‌రెడ్డి, నాయకులు నర్సింగు రాజు, సూదిరెడ్డి వెంకట్‌రెడ్డి, శేఖర్, రామచంద్రయ్య, బుచ్చయ్య, నర్సింగ్ గిరి, పందిరి సతీష్ ఉన్నారు.

డోనర్ అవార్డు అందుకున్న అమరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ రూరల్

నల్లగొండ రెడ్ క్రాస్ సంస్థలో కొప్పుల సుధాకర్‌రెడ్డి 94 సార్లు రక్తదానం చేసినందుకుగాను రాష్ట్ర ఉత్తమ బ్లడ్ డోనర్ అవార్డు వచ్చినందుకు ఆ సంస్థ చైర్మెన్ గోలి అమరేందర్‌రెడ్డి బుధవారం ఆయన్ను అభినందించారు. రాజ్ భవన్ సంస్కృతి హాల్‌లో ప్రపంచం డోనర్స్ డే అవార్డు కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షురాలు తమిళసై సౌందర్యరాజన్ చేతుల మీదుగా కొప్పుల సుధాకర్ రెడ్డి 94 సార్లు రక్తదానం చేసినందుకుగాను అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గవర్నర్ జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ అమరేందర్‌రెడ్డిని అభినందించారు. అవార్డు వచ్చిన సందర్భంగా చైర్మన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ రాష్ట్రశాఖ అధికారులు గవర్నర్ సెక్రెటరీ సురేంద్రమోహన్, రాష్ట్ర చైర్మన్ అజయ్ మిశ్రా, జనరల్ సెక్రెటరీ కె .మదన్మోహన్, ఏవో కోటిరెడ్డి, జిల్లా రెడ్ క్రాస్ యూత్ కోఆర్డినేటర్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల శ్రీలత, వివిధ జిల్లాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



మంగళతండా పేరు సేవాలాల్ తండాగా మార్పు

నవతెలంగాణ-చందంపేట

చందంపేట మండలంలోని సేవాలాల్ గ్రామానికి పేరు నామకరణం చేసుకున్నారు. ప్రజల కోరిక మేరకు బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఏడుపుల గోవింద్ యాదవ్ గ్రామం పేరు సేవాలాల్ తండాగా తన చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. వీరితోపాటు గువులగుట్ట సర్పంచ్ శ్రీను నాయక్, పొగిళ్ల సర్పంచ్ రోజారవి నాయక్, బిఆర్‌ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.



బాల్య మిత్రునికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-కట్టంగూర్

తమతోపాటు విద్యనభ్యసించి తీవ్ర ఇబ్బంది పరిస్థితుల్లో ఉన్న బాల్యమిత్రునికి తోటి మిత్రులు ఆర్థిక సాయం అందజేశారు. నల్లగొండకు చెందిన బెల్లంకొండ ప్రవీణ్ రెండు కిడ్నీలు చెడిపోయి అనారోగ్య పరిస్థితుల్లో ఉన్నాడు. విషయం తెలుసుకున్న బాల్య మిత్రులు మిత్రులు 2004-05 పదవ తరగతి పోప్ పౌల్ పాఠశాల చిన్నపురికి చెందిన విద్యార్థులు కలిసి 55 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని బుధవారం ప్రవీణ్ కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పిట్టంపల్లి సర్పంచ్ పనస సైదులు, జెల్లా అశోక్, లింగస్వామి, శివకుమార్, గోపి, ఇంద్రజా, సరస్వతి ఉన్నారు.



జర్నలిస్టులకు అండగా ఉంటా : ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

వివిధ పత్రికల్లో పని చేస్తున్న కొండమల్లేపల్లి మండల జర్నలిస్టులందరికీ అండగా ఉంటానని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డిలు అన్నారు. బుధవారం పట్టణంలోని తన కార్యాలయం నందు వివిధ పత్రికల విలేకరులకు గతంలో తన సొంత నిధులతోటి ఒక్కో విలేఖరికి మూడు లక్షల రూపాయల విలువగల స్టార్ హెల్త్ ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించారు. ఆ ఇన్సూరెన్స్ రెన్యువల్ చేసిన పత్రాలను విలేకరులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి విలేకరి కూడా నిర్భయంగా వార్తలు రాయాలని, ప్రజల సమస్యలు ప్రజా ప్రతినిధులకు అధికారులకు తెలిపేలా వార్తలు రాయాలని అన్నారు. జర్నలిస్టులకు ఎలాంటి ఆరోగ్య సమస్య తలెత్తిన కార్పొరేట్ హాస్పిటల్‌లకు వెళ్లి మంచి వైద్య సేవలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, పత్రిక విలేకరులు డి. అశోక్, బి .ముత్యాలు, బి. శ్రీనివాస్ యాదవ్, సిహెచ్. శ్రీధర్ , పాశ , మైనుద్దీన్ , మహేందర్ , మంగ్యా నాయక్, ఖదీర్, సేవ తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్ నూతన విద్యా సంవత్సరం ఆరంభ సంబరాలు

నవతెలంగాణ-మిర్యాలగూడ



2022-23 విద్యా సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ 2023-24 విద్యా సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలుకుతూ స్థానిక హౌసింగ్ బోర్డులోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యం, సిబ్బంది సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. గత 40 రోజుల నుండి బడికి దూరంగా ఉంటూ, బంధువులు, స్నేహితులు, అమ్మమ్మ నాయనమ్మ, తాతయ్య ల ఆప్యాయత లను, అభిమానాన్ని చూరగొనీ, కొత్త చైతన్యంతో బడి బాట పట్టిన చిన్నారులను స్వాగతం పలికారు. రకాల బెలూన్లతో, ఆట పాటలతో సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కేకే.జయరాజన్ పిల్లలకు స్వాగతం పలికారు. కొత్త విద్యా సంవత్సరంలో కొత్త ఆశలతో, ఆశయాలతో ముందుకు నడుస్తూ, ఆ ఆశయాల సాధన దిశలో ముందడుగు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డల వివాహానికి జనయేత్రీ ఫౌండేషన్ చేయూత



నవతెలంగాణ-మిర్యాలగూడ

పేదింటి ఆడబిడ్డల వివాహానికి జనయేత్రీ ఫౌండేషన్ చేయూతనందిస్తుని ఆ ఫౌండేషన్ అధ్యక్షులు మునీర్ తెలిపారు. బుధవారం జనయేత్రి ఫౌండేషన్ కార్యాలయంలో కొత్తగా వివాహం చేసుకున్న సోదరి తల్లిదండ్రులైన షేక్ మాజీద్‌కు రూ.20 వేలు అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు మునీర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దయాకర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, పోగుల సందీప్, అమీర్ అలీ, తాజ్ బాబా, జరీనా, అఫ్సర్, నరేందర్‌గౌడ్, ఆవిరెండ్ల సందీప్, హుస్సేన్, పరంగి సైదులు, షాహిద్, సాయి, యాదగిరి, సురేష్, యాదవ్, సిద్ధు, భద్రయ్య, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



పుస్తకాలు విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పాఠశాలల్లో దుకాణాలు తెరిచి అక్రమంగా నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలు విక్రయిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ డిమాండ్ చేశారు.ఆ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక డీఈఓ అశోక్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ కొన్ని ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలు పాఠశాలల్లోనే దుకాణాలు తెరిచి వేలాదిరూపాయలకు అక్రమంగా పాఠ్య పుస్తకాలను విక్రయిస్తున్నారని విమర్శించారు.పాఠశాలల్లోనే షూ, బెల్ట్, టై, యూనిఫామ్ కొనాలని హుకూం జారీ చేస్తున్నారని ధ్వజమెత్తారు.గతేడాదితో పోలిస్తే ఇష్టానుసారంగా ఫీజులు పెంచుకొని విద్యార్థులను ,వారి తల్లిదండ్రులను వేధిస్తున్నారన్నారని పేర్కొన్నారు.విద్యాశాఖ అధికారులు ప్రయివేట్ విద్యాసంస్థలను సందర్శించి విచారణ చేపట్టి పాఠశాలలయాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోత్ వినోద్‌కుమార్, జిల్లా నాయకులు వినయ్, శ్రీను, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు ప్రభుత్వం ప్రత్యేకకార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి



రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక జనాభా కలిగిన ముదిరాజ్ కులానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసే తగిన ప్రాతినిధ్యం కల్పించాలని ముదిరాజ్ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు భైరబోయిన వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ. ఎన్నికలు రాగానే కేవలం జెండాలు మోసే బోయిలుగా ఓటు బ్యాంకుగా వాడుకున్న ప్రభుత్వం ఎన్నికలు అయి పోగానే ముదిరాజుల సంక్షేమాన్ని విస్మరిస్తుందన్నారు. గతంలో ముదిరాజ్‌లకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎన్నో ఉద్యమాలు చేసిన సమైక్య పాలనలోనూ తీవ్ర అన్యాయం వాటిల్లి ందన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక కూడా ప్రభుత్వ కేసీఆర్ ముదిరాజ్‌లను గుర్తించడంలో విఫలమైందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బీసీ కులాలకు ఆర్థిక సాయం అందించే పథకంలో ముదిరాజ్ కులాన్ని చేర్చకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.వారు బీసీ పరిధిలోకి రారా అని ప్రశ్నించారు.రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పకతప్పదని హెచ్చరించారు.

సహకార సంఘాల అభివృద్ధి ప్రభుత్వం కృషి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

సహకారసంఘాల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని శాసనసభ్యుడు శానంపూడి సైదిరెడ్డి అన్నారు.బుధవారం మండలపరిధిలోని లక్కవరం, శ్రీనివాసాపురం గ్రామపంచాయతీ పరిధిలలో నాబార్డ్ నిధుల నుండి మంజూరైన 70లక్షల రూపాయలతో లక్కవరంలో నూతనగోదాం ప్రారంభం, శ్రీనివాసాపురం నూతన గోదాం పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు.లింగగిరి ప్రాథమిక వ్యవసాయసహకార సంఘం రైతులకు సేవలందించడంలో అగ్రభాగాన ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ గూడెపు శ్రీను, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ దొంతగాని లక్ష్మమ్మ శ్రీనివాస్‌గౌడ్, లింగగిరి పీఏసీఎస్ చైర్మెన్ కట్ట గోపాల్‌రావు, సర్పంచులు పత్తిపాటి రమ్యానాగరాజు, మన్నెపంగు సౌజన్య, కర్నాటి అంజిరెడ్డి, ఎంపీటీసీ వల్లపునేని విజయలక్ష్మీ, రణపంగు కాశమ్మ సీఈఓ మంత్రిప్రగడ జనార్ధన్‌రావు, సంఘం డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



'చలో హైదరాబాద్‌కు'తరలివెళ్లిన సీఆర్పీలు

నవతెలంగాణ-తుంగతుర్తి

సమగ్ర శిక్షాఅభియాన్ పరిధిలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్‌పర్సన్ సమస్యల పరిష్కారానికి చేపట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమానికి బుధవారం మండలంలోని సీఆర్పీలు తరలివెళ్లారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 12 ఏండ్లుగా విద్యాశాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్‌లకు వెంటనే సమానపనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు.ప్రభుత్వ ఉద్యోగాల్లో 30శాతం వెయిటేజీ సౌకర్యం కల్పించాలని కోరారు. మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయాలని, ప్రమాద బీమా అమలు చేయాలని, తక్షణమే సర్వీస్‌ను క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. చనిపోయిన సీఆర్పీల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. తరలిన వారిలో సీఆర్పీలు మల్లయ్య, నరేష్,జ్యోతి,సరిత తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పరీక్షా ప్యాడ్లు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి



మండల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం మంచి సుగుణశీలి, సేవాతత్పరుడు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎన్నో సేవలు చేసిన మహనీయుడు రీజియన్ చైర్మెన్ రేగూరి వెంకన్న పుట్టిన రోజు సందర్భంగా తిరుమలగిరి జెడ్పీ హెచ్ఎస్ హైస్కూల్‌లో విద్యార్థిని విద్యార్థులకు పెన్నులు, నోట్‌బుక్స్, ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు.లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఈ ఏడాది స్కూల్ ఓపెనింగ్‌లోనే లయన్స్‌క్లబ్ సేవలందించాలనే కోరికతో విద్యార్థులకు ఎగ్జామ్‌ప్యాడ్స్, పెన్నులు, నోట్ బుక్స్ అందజేశామన్నారు.నేటి పిల్లలే రేపటి బావి భారతపౌరులు కాబట్టి మీరు మంచిగా చదువుకొని మంచిజాబ్స్ పొంది సెట్ అయిన తర్వాత మీరు కూడా సేవ చేయాలనే దృక్పథంతో మీ ముందుకు లయన్స్‌క్లబ్ ద్వారా వచ్చామన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి అయిత శ్రీనివాస్, ట్రెజరర్ డాక్టర్ సురేష్‌కుమార్, లయన్ గోడిశాల శ్రీనివాస్, ఏమోజు రవీందర్, లయన్ బన్వరి నర్సయ్య, లయన్ మందడి పద్మారెడ్డి, లయన్ సతీష్, లయన్ కాకి వెంకట్‌రెడ్డి, లయన్ సోమేష్, స్కూల్ హెడ్మాస్టర్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.



తెలంగాణ గౌడ సంఘం జిల్లా అధ్యక్షునిగా నాగయ్యగౌడ్

- అభినందించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ గౌడసంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షునిగా కెక్కిరేణి నాగయ్యగౌడ్‌ను నియమిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు పల్లెలక్ష్మణ్ గౌడ్ తెలిపారు.బుధవారం రాత్రి స్థానిక క్యాంప్ కార్యాలయంలో మంత్రి జగదీశ్‌రెడ్డి నాగయ్యగౌడ్‌ను అభినందించారు.ఈ సందర్భంగా నాగయ్యగౌడ్ మాట్లాడుతూ మంత్రి సహకారంతో గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు.అదేవిధంగా తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా పలువురు నాగయ్యగౌడ్‌ను పూలమాలలు, శాలవాలు,బొకేలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కల్లు గీత సహకార సంఘం చైర్మెన్ పల్లె రవికుమార్‌గౌడ్,జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్,భైరు వెంకన్న గౌడ్,జై గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొమ్మగాని శ్రీనివాస్‌గౌడ్,ఫొటోగ్రాఫర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావర్తి శ్రీనివాస్‌గౌడ్,కౌన్సిలర్ రావర్తి శ్రీనివాస్‌గౌడ్,కటికం శ్రీనివాస్ గౌడ్, పల్స వెంకన్నగౌడ్, కక్కిరేణి సత్యనారా యణగౌడ్,ఎల్గురి రాంబాబుగౌడ్, రమాకిరణ్‌గౌడ్, ఆనంతుల నాగరాజు గౌడ్,కెక్కిరేణి ఆనంద్,రావర్తి సైదులుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అనుదినం జనపక్షం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
8
గురువారం 15 జూన్ 2023

నీట్ ఫలితాలలో రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ ముందంజ

నవతెలంగాణ-కోదాడరూరల్

దేశవ్యాప్తంగా వైద్య విద్య కోర్స్ అభ్యసించడానికి ఉద్దేశించిన ఎంట్రన్స్ టెస్ట్ నీట్ యూజీ ఫలితాలలో రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ మంచి ర్యాంకులు సాధించి ముందంజలో ఉంది. మంగళవారం నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసిన ఫలితాలలో పట్టణంలోని రేస్ ఐఐటీ మెడికల్ అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించి ర్యాంకులు సాధించారు. కళాశాలకు చెందిన కే హరిణి,(509) పెన్నా అబ్దుల్‌అబ్దుల్ హ మహమ్మద్ ఇబ్రహీం(459), ఎస్‌డి మదిహ తబ్సం(441), జి.కీర్తన,(437), వై.సాయిశ్రీ,(420), కే.కీర్తన (400) మార్కులు పొంది ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించారు.ఈ సందర్భంగా ఆ కళాశాల చైర్మెన్ బాణాల వసంత వెంకటరెడ్డి మాట్లాడుతూ జాతీయస్థాయిలో ఎంబీబీఎస్ సీట్లు పొందడానికి జరిగే నీట్ ఎంట్రెన్స్ నందు ప్రతి సంవత్సరం అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించి దేశంలో వివిధ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ సీట్లు పొందుతున్నారని తెలిపారు.ఈ ఏడాది నీట్ ఫలితాలలో 10మంది విద్యార్థులకు అకాడమీ నుండి ఎంబీబీఎస్ సీట్లు పొందారన్నారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులను, అధ్యాపకులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో అకాడమీ ప్రిన్సిపాల్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ దవాఖానలలో మెరుగైన వైద్యసేవలు

- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రభుత్వ దవాఖానలలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.బుధవారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా వైద్య ఆరోగ్య దినోత్సవం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో తెలంగాణ వైద్యారోగ్య దినోత్సవం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తున్న విప్లవాత్మక పథకాలు, వినూత్న కార్యక్రమాలతో ప్రజావైద్యంపై ప్రజల్లో పెరిగిన నమ్మకమని అన్నారు.స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్లలోనే దేశానికి ఆదర్శంగా నిలిచిన వైద్యారోగ్య రంగం గర్భిణీలకిచ్చే న్యూట్రిషన్ కిట్లు ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి తొలిఅడుగులు వేయడం జరిగిందన్నారు.అనంతరం వైద్య ఆరోగ్యశాఖలో ఉత్తమంగా సేవలు అందించిన వారిని ఎమ్మెల్యే మెమొంటో, శాలువాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వర్లు, ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కల్యాణ్‌చక్రవర్తి, కోదాడ ఆస్పత్రి సూపరింటెండెంట్ నర్సింహ, వివిధ ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల డాక్టర్లు సురేష్, లక్ష్మీప్రసన్న, రంజిత్‌రెడ్డి, యాదగిరి, డాక్టర్ నవ్య, సాంబశివరావు, రజిని, మున్సిపల్ వైస్‌చైర్మెన్ వద్మ మధుసూదన్,యనియన్ జిల్లా ప్రధానకార్యదర్శి యాతాకులమధుబాబు, సర్పంచులు జొన్నలగడ్డ శ్రీనివాసరావు,సంధ్యారాణి, నెమ్మాదిప్రకాష్‌బాబు దేవమణి, ఎంపీటీసీలు, సొసైటీచైర్మెన్లు, కౌన్సిలర్లు గుండెల సూర్యనారాయణ, జ్యోతి శ్రీనివాసయాదవ్, సంపేట ఉపేందర్, గ్రంథాలయ చైర్మెన్ రహీం, యూనియన్ నాయకులు, వైద్యఆరోగ్యశాఖ ద్వారా లబ్ధిపొందిన లబ్దిదారులు, బీఆర్ఎస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



కోదాడలో...



తుంగతుర్తిలో...



హుజూర్‌నగర్‌లో...

ప్రభుత్వాస్పత్రులపై ప్రజలకు పెరిగిన నమ్మకం

హుజూర్‌నగర్ : రాష్ట్రంలో సీఎం కేసీఆర్ వైద్య ఆరోగ్య శాఖలో అమలు చేస్తున్న విప్లవత్మకమైన పథకాల వల్ల ప్రభుత్వాస్పత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగిందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.స్థానిక స్వర్ణవేదిక ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన వైద్య ఆరోగ్య దినోత్సవంలో ఆయన మాట్లాడారు.గతంలో ప్రభుత్వాస్పత్రికి వెళ్లాలంటేనే ప్రజలు భయపడే వారని, నేడు అందుకు పరిస్థితి భిన్నంగా ఉందన్నారు.నేడు ప్రభుత్వాస్పత్రుల్లో అన్ని రకాల వైద్యం అందుతుందన్నారు. డయాలసిస్ సెంటర్లను ఏర్పాటు చేశారని డయాగ్నస్టిక్ కేంద్రాల ఏర్పాటు బ్లడ్ బ్యాంకుల ఏర్పాటు జరిగిందన్నారు.ప్రసవాల సంఖ్య కూడా పెరిగిందన్నారు.కేసీఆర్ కిట్‌తో పాటు అందే 13000 ప్రతి పుట్టిల్లు ఎప్పటికీ మరువలేనిదన్నారు.జిల్లాకొక మెడికల్ కళాశాల ఏర్పాటును ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకొని అమలుచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కోటాచలం,ఏరియాస్పత్రి సూపరింటెండెంట్ కరణ్, జెడ్పీటీసీ గోకుల సైదిరెడ్డి,ఎంపీపీ గూడెపు శ్రీనివాస్, దొంతగాని శ్రీనివాస్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ కడియంవెంకట్‌రెడ్డి,వైద్యశాఖ అధికారులు, డాక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యరంగానికి బడ్జెట్‌లో రూ.12,300 కోట్లు ప్రవేశపెట్టిన సీఎం

తుంగతుర్తి : తెలంగాణలో వైద్య రంగానికి బడ్జెట్‌లో రూ.12,300 కోట్లు ప్రవేశపెట్టిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్‌కుమార్ అన్నారు. మండలకేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్‌హాల్‌లో వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం ఆరోగ్య సిబ్బందికి డ్రెస్ చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుంగతుర్తి లోని 30 పడకల దవాఖానను రూ.45 కోట్ల నిధులతో రానున్న రోజుల్లో వైద్య విధానపరిషత్ ఆధ్వర్యంలో 100 పడకల ఆస్పత్రిగా రూపుదిద్దుకోనున్నట్లు తెలిపారు.తెలంగాణలో నూతనంగా 20 మెడికల్ కళాశాలను ఏర్పాటుచేసిన ఘనత ముఖ్య మంత్రిదేనన్నారు.రానున్న రోజుల్లో హైదరాబాదులో అత్యాధునికంగా ఆధునిక హంగులతో నాలుగుసూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కట్టనున్నట్లు తెలిపారు.సమాజంలో ఆశాకార్యకర్తలు చేస్తున్న సేవలు మరువలేనన్నారు. తక్కువ జీతంతో ఎక్కువ కష్టపడే వాళ్ళుగా గుర్తింపు పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ రజాక్, డిఆర్డీఏ పీడీ కిరణ్‌కుమార్, డీఐఓ పెండెం వెంకటరమణ, తహసీల్దార్ రాంప్రసాద్, డాక్టర్ నాగు నాయక్, డాక్టర్ మమత, స్పందన, సముద్రాల సూరి, ఎంపీపీ గుండగాని కవితా రాములుగౌడ్, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, మండలఅధ్యక్షులు తాటికొండ సీతయ్య, వైస్ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,జెడ్పీటిసి కందాల దామోదర్‌రెడ్డి, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆగ్రో రైతుసేవాకేంద్రం డీలర్లకు అవగాహనా సదస్సు



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

సూర్యాపేట జిల్లా ఆగ్రో రైతు సేవాకేంద్రం డీలర్లకుమండలంలోని కేసారంలోని రైతువేదికలో వానకాలం సీజన్ 2023 పై అవగాహనా సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి రామారావునాయక్ మాట్లాడారు.రాష్ట్రంలో వ్యవసాయ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే ఏర్పాటు చేయబడిన సంస్థ, తెలంగాణ ఆగ్రోస్ అన్నారు. ఇవి నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, వ్యవసాయ పరికరాలు, అందుబాటులోకి వచ్చాయన్నారు. రైతులకు అందుబాటులో ఉండేందుకు ఈ సంస్థ రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 1500 వరకు రైతు సేవాకేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట మండలం అగ్రికల్చర్ ఆఫీసర్ జానిమియా, జిల్లా టెక్నికల్ ఏడీఏ వేణుగోపాల్, ఏఓ టెక్నికల్ సునీత, ఏఈఓ ముత్తయ్య,టీఎస్ అగ్రో మల్లికార్జున్, సూపర్వైజర్ టీఎస్అగ్రోస్, టీఎస్ఆగ్రోస్ సూర్యాపేట జిల్లా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ టి.శ్రీనివాస్, ఆగ్రోడీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఫార్మేషన్ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు

నవతెలంగాణ-తిరుమలగిరి



మండలంలోని తాటిపాముల గ్రామపాతబస్టాండ్ నుండి బండకొత్తపల్లి ఊరికి వెళ్లే రోడ్డుకి ఫార్మేషన్ రోడ్ నిర్మాణానికి తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ సీడీపీ నిధుల నుండి రూ.5 లక్షలు మంజూరు చేయించారని బీఆర్ఎస్ యూత్ జిల్లానాయకులు దయాయాదవ్ అన్నారు.బుధవారం రోడ్డు నిర్మాణపనులకు గ్రామస్తులు భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 500 వందల ఎకరాల వ్యవసాయభూమికి రైతులు ఇదే దారి నుండి వెళ్లాలన్నారు.కొన్నేండ్లుగా ఈ బాటకు మరమ్మతులు లేక రైతులు వాళ్ళ వ్యవసాయ భూములకు వర్షాకాలం వచ్చిందంటే వెళ్లడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు.సమస్యను తాను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన వెంటనే ఆయన రూ.5 లక్షలు మంజూరు చేశారన్నారు.నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు దయాయాదవ్‌తోపాటు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖఅధ్యక్షులు చెరుకుసోమయ్య, ఎంపీటీసీ కొర్ల ప్రవీణ్, హైస్కూల్ చైర్మెన్ వంగూరు లింగయ్య,పొట్టి సురేష్, ఫీల్డ్అసిస్టెంట్ కాకర్ల రమేష్, కోఆప్షన్ సభ్యులు కందుకూరి కాంతయ్య,వార్డు సభ్యులు కోల మల్లేష్,బాకి స్వామి, నాయినిమహేష్,చెరుకు శ్రీను, కోలయాదగిరి, ఎర్రఅశోక్, పాకయాకన్న,కే.సోమనర్సయ్య, ఎర్రసుధాకర్,ఎస్‌కే.మదార్, యాకుబ్, ఐల సత్తయ్య, నక్కభిక్షమయ్య తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి

నవతెలంగాణ-నాగారం



అనుమానాస్పదస్థితిలో మహిళ మృతి చెందిన సంఘటన బుధవారం నాగారం బంగ్లా గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై జి.ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం.. నాగారం బంగ్లా గ్రామానికి చెందిన కన్నెబోయిన నాగమ్మ(46) మూడు రోజులుగా కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేశారు.దీంతో విచారణ చేపట్టగా గ్రామ శివారులో ఉన్న బావిలో శవమై తేలింది.మృతురాలి కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



రావిచెరువులో చేపలు లూటీ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

రావిచెరువులో చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు చేపలను లూటీ చేసిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది.మండలంలోని మాచారం గ్రామ పరిధిలో గల రావిచెరువులో గల చేపలను కొందరి తప్పుడు ప్రచారాన్ని నమ్మి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు రావిచెరువులోని చేపలను లూటి చేశారు.దీంతో దాదాపుగా రూ.40 నుండి 50 లక్షల రూపాయల విలువ చేసే చేపలు లూటికి గురికావచ్చని కాంట్రాక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు.చెరువుకు సంబందించి సొసైటీ సభ్యులు, కాంట్రాక్టర్ ముదిరెడ్డి రాజేష్‌రెడ్డి గత నెలలో సంబంధిత అధికారుల నుండి మంత్రి చొరవతో తగిన అనుమతులను తెచ్చుకుని చెరువులో ముళ్ల పొదలను తొలిగించి చేపలు పట్టుకునే సమయంలో కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేసి లూటీ జరిగే విధంగా చేశారని, తమని రాజకీయంగా ఎదుర్కోలేక ఇలాంటి చర్యలకు ఒడికట్టారని వాపోయారు.ఇదే విషయమై చెరువు సభ్యులను సంప్రదించగా తమకు తీవ్ర అన్యాయం జరిగిందని, తమ నోటి వద్ద కూడును తప్పుడు ప్రచారాలతో లాక్కున్నారని, పూర్తిగా తమవి చేపల వృత్తి గల కుటుంబాలను, తమ కుటుంబాల ఆకలిని ఎవరు తీర్చాలని ఆవేదన వ్యక్తం చేశారు.



క్రషర్ మిల్లును ప్రారంభించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ-నాగారం

మండలపరిధిలోని ఫణిగిరి గ్రామంలో నూతనంగా నిర్మించిన వీఎంఎన్ఆర్ స్టోన్ క్రషర్‌మిల్లును ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ బుధవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో క్రషర్ మిల్లును నిర్మించడం అభినందించదగ్గ విషయమని పేర్కొన్నారు.మిల్లు యాజమాన్యాన్ని అభినందించారు.ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్ఏ.రజాక్,నల్లు రామచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



పిల్లలమర్రి శివాలయాల్లో జిల్లా జడ్జి పూజలు

నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

మున్సిపల్‌పరిధిలోని పిల్లలమర్రి శివాలయాల్లో సూర్యాపేట జిల్లా జడ్జి రాజగోపాల్ దంపతులు బుధవారం ప్రత్యేక పూజలుచేశారు.ఎరకేశ్వర స్వామి, నామేశ్వర స్వామి, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయాలను సందర్శించారు. దేవాలయాల చారిత్రక చరిత్రను అడిగి తెలుసుకున్నారు.అర్చకులు దేవాలయ చిత్రపటాన్ని అందించి సన్మానించి ఆశీర్వచనం చేశారు. ముందుగా శివాలయ కమిటీ చైర్మెన్ జేరిపోతుల భిక్షం, చెన్నకేశవస్వామి దేవాలయ కమిటీ సభ్యులు రావర్తి మహేష్ పుష్పగుచ్చం అందజేసి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో అర్చకులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు, మునగలేటి సంతోష్‌శర్మ, సిబ్బంది పాల్గొన్నారు.



సామూహిక అక్షరాభ్యాసం

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని అమరవరం గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రాథమిక పాఠశాలలో నిర్వహి ంచారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుజ్జులసుజాతఅంజిరెడ్డి, ఎస్ఎంసీ చైర్మెన్ రమేశ్, ప్రధానోపాధ్యాయులు కోటిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు విజయ్, విశ్వేశ్వరరావు, సోమశంకర్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

శివాలయంగుడి పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌రూరల్

మండలపరిధిలోని కరక్కాయలగూడెం గ్రామంలో నూతన శివాలయంగుడికి బుధవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి శంకుస్థాపన చేసి, ప్రత్యేకపూజలు చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం సహకరిస్తామని ప్రాంతాలు, వర్గాల వారీగా వారి అభివృద్ధిలను గౌరవిస్తుందన్నారు.గ్రామప్రజలంతా ఐక్యమత్యంతో ఆలయనిర్మాణం పూర్తిచేసుకోవాలన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయ అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ నర్సమ్మ, సర్పంచ్ కీత జయమ్మ, గ్రామస్తులు పాల్గొన్నారు.

పట్టణానికి వన్నె తెస్తున్న విష్ణురామ్ సినిమాస్

నవతెలంగాణ-కోదాడరూరల్

ఇప్పటివరకు పెద్దపెద్ద నగరాలకు మాత్రమే పరిమితమైన అన్ని హంగులు కలిగిన మల్టీప్లెక్స్ సినిమా పట్టణానికి వచ్చింది.ఎంతో విశాలమైన ఎయిర్ కండిషన్ ఆడిటోరియం, డాల్బీ సౌండ్ సిస్టం, టూ కే ప్రొజెక్టర్ వంటి అత్యున్నత సాంకేతిక విలువలతో ప్రపంచ స్థాయి అనుభూతిని మనకందించేందుకు విష్ణురామ్ పట్టణంలోని నాగుబండి రామమూర్తి నగర్ నందు విష్ణురామ్ సినిమాస్ ఆదిపురుష్ చిత్రంతో రేపటినుండి ప్రారంభం కానున్నది.హెరీమ్ థియేటర్లు, ఓటీటీ టీవీల వంటి మాధ్యమాల ద్వారా పొందని అనిర్వచనమైన గొప్ప సినిమా వీక్షించే అనుభవాన్ని ఈ థియేటర్లలో ప్రేక్షకులకు అందించబోతున్నామని విష్ణురామ్ సినిమాస్ అధినేత నాగుబండి రంగా ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తెలియజేశారు.ఎక్కడో నగరాల్లో మాత్రమే కనిపించే మల్టీప్లెక్స్ థియేటర్ మనకు చేరువగా కోదాడ నందు రావడం చూసి ప్రజలందరూ ఎంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.



కలెక్టర్‌గా వచ్చి రెండేండ్లు పూర్తయిన సందర్భంగా కేక్ కటింగ్

నవతెలంగాణ - భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ గా పమేలా సత్పతి బుధవారంతో రెండేండ్లు పూర్తి చేసుకున్నందున తన చాంబర్లో ఉద్యోగులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు డి శ్రీనివాసరెడ్డి, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది జిల్లా కలెక్టరుకు శుభాకాంక్షలు తెలిపారు.

గ్రీన్ యాపిల్ అవార్డుపై ప్రభుత్వ విప్ గొంగిడి సునీత హర్షం

నవతెలంగాణ- భువనగిరిరూరల్




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి లండన్‌కు చెందిన గ్రీన్ ఆర్గనైజేషన్ సంస్థ ఇంటర్నేషనల్ బ్యూటీఫుల్ బిల్డింగ్స్ గ్రీన్ యాపిల్ అవార్డు ప్రకటించడం సంతోషంగా ఉందనీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ క్షేత్రమైన యాదాద్రీశుడి ప్రధానాలయాన్ని ఆరేళ్ళ పాటు స్వయంగా పరిశీలించి అద్భుత నిర్మాణం చేశారు. ఇప్పుడు ఈ క్షేత్రాన్ని ప్రపంచ దేశాల్లోని భక్తులు వచ్చి చూసిన తరువాత ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. దేశంలోనే మొదటిసారిగా ఈ గ్రీన్ అవార్డును యాదాద్రి క్షేత్రం దక్కించుకోవడంతో మరింత ఖ్యాతి పెరిగిందనారు. నిత్యం తెలంగాణాతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు, ఆస్ట్రేలియా, అమెరికా, కెనడా, ఇటలీ, మలేషియా వంటి దేశాలకు చెందిన భక్తులు సైతం అధికంగా దర్శించుకుంటున్నారు. సీఎం కేసీఆర్ ఎంతో కష్టపడి ఆలయాన్ని పునః నిర్మాణం చేసినందుకు భక్తులు సంతోష పడ్డారనీ, దేశంలో ఏ రాష్ట్రంలో కూడ ఏ దేవాలయానికి ఈ అవార్డు రాలేదనీ యాదాద్రి ఆలయానికి రావడం గొప్ప విషయం అన్నారు. యాదాద్రీశుడి ఆలయ అభివృద్ధిలో నాతో పాటు ఆలేరు నియోజకవర్గ ప్రజలు సైతం భాగస్వాములు కావడం అదృష్టవంతులుగా భావిస్తున్నా. స్వయం పాలనలో తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వస్తున్నాయి. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమానికి నిదర్శనం ఈ అవార్డులే సాక్ష్యమన్నారు.

ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న అధికారులు

- నవతెలంగాణ

కథనానికి స్పందన

నవతెలంగాణ -ఆలేరురూరల్



మండలంలోని మందన పల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనంకు కేటాయించిన ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 894/2, 1.10 గుంటల భూమి,950/2 సర్వేనెంబర్ లో 30 గుంటల భూమి అధికార పార్టీ నాయకులు అక్రమ పట్టా చేసుకున్నారని గత నెల 25న నవతెలంగాణ పత్రికలో ప్రచురించబడింది .ఈ విషయంపై రెవెన్యూ అధికారులు స్పందించి వెంటనే రెండు ఎకరాల ప్రభుత్వ భూమిని తిరిగి స్వాధీనం చేసుకున్నారు .విషయం తెలుసుకున్న గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు.



కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ - భువనగిరి

భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఇంటిపైన ఐటీ దాడులకు నిరసనగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బుధవారం పట్టణ కేంద్రంలోని జగ్జీవన్ రావు చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బీజేపీ గ్రాఫ్ రోజు రోజుకు పడిపోతున్న పడిపోతుండటంతో జీర్ణించుకోలేక ప్రజలను తప్పుదోవారి పట్టించడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఎంపీల ఇండ్లపై కేంద్ర ప్రభుత్వం ఐటి దాడులు చేయిస్తుందని వారు ఆరోపించారు. ఎవరితో ఎన్ని దాడులు చేయించినా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పైళ్ల శేఖర్ రెడ్డి,మరి జనార్దన్ రెడ్డి,కొత్త ప్రభాకర్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని తెలిపారు ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ, ఎడ్ల రాజేందర్ రెడ్డి, జడ్పీటీసీ సుబ్బూరు బీరు మల్లయ్య, ఎంపీపీ నరాల నిర్మల , బి ఆర్ ఎస్ నాయకులు గోమారి సుధాకర్ రెడ్డి, అందే శంకర్ , చెన్న మహేశ్, నక్కల చిరంజీవి, నరాల వెంకటేష్ , సుజిత్ పాల్గొన్నారు.

భువనగిరిరూరల్ :ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పై ఐటీ దాడులను నిరసిస్తూ బుధవారం మండలంలోని వడాయిగూడెం గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు చుక్కల శంకర్ యాదవ్, చుక్కల దుర్గయ్య, గ్రామ ప్రధాన కార్యదర్శి జక్కుల చంద్రయ్య, నాయకులు రాసాల రాజు , శెట్టి అశోక్, కోట వెంకయ్య, గొట్టేటి యాదగిరి, నీల ఆంజనేయులు, ఏశబోయిన శ్రీశైలం, శెట్టి శంకర్ , మహిళ అధ్యక్షురాలు నీల భారతమ్మ నాయకులు బబ్బూరి అంజమ్మ, వల్లాల బుజ్జమ్మలు పాల్గొన్నారు.

1962 అంబులెన్స్ వాహనం తనిఖీ



నవ తెలంగాణ -భువనగిరిరూరల్

జిల్లాకేంద్రంలో 1962 పశువుల అంబులెన్స్ వాహనాన్ని బుధవారం ప్రాజెక్టు హెడ్ బాగిస్ మిశ్రా, జిల్లా కోఆర్డినేటర్ మండల శ్రీనివాస్ తో కలిసి తనిఖీ చేశారు. పశు సంచార వాహనంలో అన్ని రకాల మందులు పరికరాలు పనితీరు ఎలా ఉందో పరిశీలించారు. మూగజీవాల పట్ల సరియైన శ్రద్ధతో సేవలు అందించాలని భువనగిరి 1962 సిబ్బందికి సూచించారు. జిల్లా ప్రజలు ఉదయం7 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిని, పారావెట్ నవ్య, కెప్టెన్ జంగయ్య , పరుశరాములు పాల్గొన్నారు.

గజం సుధాకర్‌కు డాక్టరేట్

నవతెలంగాణ -సంస్థాన్ నారాయణపురం



మండలంలోని పుట్టపాక గ్రామానికి చెందిన గజం సుధాకర్‌కు ఉస్మానియా యూనివర్సిటీ విద్యా విభాగం నుండి డాక్టరేట్ ప్రదానం చేసింది.ప్రస్తుతం సుధాకర్ సికింద్రాబాద్ లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ ది ఎంపవర్మెంట్ ఆఫ్ టవల్ జేబులిటీ (నీపిడెన్),(ఎన్ఐఎంహెచ్) లోని స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగములో గెస్ట్ ఫ్యాకల్టీ గా పనిచేస్తున్నారు.ఆయన ఎడ్యుకేషన్ విభాగంలో "ఇంపాక్ట్ అఫ్ కంప్యూటర్ అసిస్టెడ్ ఇంస్ట్రక్షన్స్ ఆన్ లెర్నింగ్ ఫంక్షనల్ వర్డ్స్: యాన్ ఎక్స్పరిమెంటల్ స్టడీ ఎమాంగ్ చిల్డ్రన్ విత్ మైల్డ్ ఇంటలెక్యువల్ డిజేబులిటీ" అనే అంశంపై పరిశోధనా చేసి సమర్పించారు.విద్యా విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ డి. సునీత పర్యవేక్షణలో పీహెచ్డీ పూర్తి చేశారు. అందుకు గజం సుధాకర్ కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఆయనను ప్రిపీసార్లు,అసిస్టెంట్ ప్రొఫెసర్ లు స్నేహితులు,బంధువులు, శ్రేయోభిలాషులు అభినందించారు.తన కుటుంబ సభ్యుల శ్రమ, ప్రోత్సాహం వల్లే డాక్టరేట్ పొందానని గజం సుధాకర్ పేర్కొన్నారు.

ఉత్తమ సేవా పురస్కారం

నవతెలంగాణ -ఆలేరురూరల్



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆరోగ్య కార్యక్రమాలు అమలులో ఉత్తమ సేవలు అత్యుత్తమ ప్రతిభలు చూపినందుకు ఆలేరు పీహెచ్‌సీ సెంటర్లో ఆరోగ్య మిత్రులు పనిచేస్తున్న మండలంలోని శర్బనాపురం గ్రామానికి చెందిన మొగులగాని కాటమయ్యకు బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ పురస్కార అవార్డు అందుకున్నారు .వారిని పలువురు అభినందించారు.

సంక్షేమ పథకాలు అందని ఇల్లు లేదు



- జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలు అందని ఇల్లు లేదని, ముఖ్యమంత్రి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఒక్కరికి అందిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా భువనగిరి నియోజకవర్గం సంబంధించి బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సంక్షేమ దినోత్సవ కార్యక్రమాన్ని పట్టణంలోని ఎకె ఫంక్షన్ హాలులో ఘనంగా నిర్వహించారు. ఉత్తమ సేవలు అందించిన ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్ కేంద్రాల వైద్య అధికారులకు, ఆరోగ్య కార్యకర్తలకు, జిల్లా ఫుడ్ సేఫ్ ఆఫీసర్ స్వాతి, డ్రగ్ ఇన్‌స్పెక్టర్ అశ్వినికుమార్లకు ప్రశంసా పత్రాలు, మెమొంటోల పురస్కారం అందజేశారు. . గర్భిణీ స్త్రీలకు కెసిఆర్ న్యూట్రిషియన్ కిట్స్, అలాగే హెల్త్ అసిస్టెంట్లకు బీపీ పరికరాలు, ఆశా కార్యకర్తలకు యూనిఫామ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ చైర్మెన్ మాట్లాడుతూ ఈనెల 2 నుండి తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 21 రోజులు జరుపుకుంటున్నామని, ప్రతిరోజూ వివిధ శాఖల ద్వారా నిర్వహించబడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలును ప్రజలకు వివరిస్తున్నామని, తెలంగాణ రాకముందు తెలంగాణ వచ్చిన తరువాత ఏర్పడిన మార్పులను తెలుపుతున్నామని, ఈ రోజు ఆరోగ్య పండుగ జరుపుకుంటున్నామని అన్నారు. జిల్లా కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేసుకున్నామని, త్వరలో టి హబ్ ఏర్పాటు చేసుకుంటామని, చౌటుప్పల్, ఆలేరులో వంద పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేసుకుంటున్నామని, జిల్లాలో 80 ఆరోగ్య సబ్ సెంటర్ల భవనాలను 20 లక్షలతో అభివృద్ధి చేసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి గర్భిణీ స్త్రీలకు పోషకాహారం అందించాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ డెలివరీలు పెరగాలని ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారని, అమ్మఒడి, కెసిఆర్ కిట్స్ అందిస్తున్నారని, రాష్ట్రంలో కంటి చూపు సమస్యతో ఎవరూ బాధపడకూడదని కంటి వెలుగు పథకం రెండు విడుతలుగా నిర్వహించి కంటి పరీక్షలు, అద్దాలు అందించారని, ప్రతి మంగళవారం బీబీనగర్, గుండాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేకంగా మహిళల వైద్యం కోసం ఆరోగ్య మహిళా కేంద్రాలలో సేవలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. త్వరలోనే జిల్లాలోని మిగిలిన ఆరోగ్య కేంద్రాలలో ప్రారంభించనున్నట్లు చెప్పారు. జిల్లా కలక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ జిల్లాలో 9 సంవత్సరాలలో 35 శాతం నుండి 65 శాతం ప్రసవాల సంఖ్య పెరిగిందని, హైదరాబాదు దగ్గర వున్నా కూడా ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు పెరుగుతున్నాయని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, జడ్పిటిసి బీరు మల్లయ్య, వీరవెల్లి ఎంపిటిసిలలిత, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి సిహెచ్.కృష్ణారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మల్లిఖార్జునరావు, జిల్లా అధికారులు, హెచ్‌సీ, సిహెచ్‌సీ కేంద్రాల వైద్య సిబ్బంది,ఆయుష్ డాక్టర్లు, ప్యారా మెడికల్, ఆశా, ఏఎన్ఎం సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు

ఆలేరుటౌన్ :తెలంగాణ ప్రజలకు కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ , వైద్య సేవలు అందిస్తుందని ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఆరోగ్య, తెలంగాణ వైద్య ఆరోగ్య దినోత్సవం సందర్భంగా ఆలేరు సామాజిక ఆరోగ్య



కేంద్రంను సందర్శించారు. అక్కడ రోగుల బాగోగులు , ఆరోగ్య పరిస్థితులు, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు. వైద్యుల పనితీరు బాగుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య, పిఎసిఎస్ చైర్మెన్ మొగులగాని మల్లేష్, గుండ్లగూడెం సర్పంచ్ ఏసిరెడ్డి మహేందర్ రెడ్డి, ఆత్మ చైర్మెన్ జల్లి నర్సింహులు, పత్తి వెంకటేష్, పూల శ్రావణ్, ముదిగొండ శ్రీకాంత్, వస్పరి శివకుమార్, దయ్యాల సంపత్, గణేష్, హెమ్మెందర్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిపై ఐటీ దాడులను ఖండిస్తున్నాం



- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ రాష్ట్రంలో శాసనసభకు త్వరలో ఎన్నికలు జరగనున్న తరుణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ రాష్ట్ర అధికార పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల మీద ఐటి దాడులు చేయించడంఅమానుషమని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ ఆవేదన వ్యక్తపరిచారు. బుధవారం భువనగిరిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భువనగిరి నియోజకవర్గం నుండి మచ్చలేని మహా నాయకుడని పేర్కొన్నారు.రాష్ట్రంలో ఎదుగుతున్నటు వంటి ఎటువంటి అవినీతి ఆరోపణలు లేని వ్యక్తి అని పేర్కొన్నారు. చాలామంది పేద ప్రజలకు,విద్యార్థులకు ఆర్థికంగా సహాయపడిన వ్యక్తి అని కొనియాడారు. .గ్రామాల అభివృద్ధికి,రైతుల కోసం పూడిన కాలువలను పునర్ వ్యవస్థీకరించడం కోసం తన సొంత డబ్బులను ఖర్చు చేసిన మహావ్యక్తి పైళ్ళ,ఆయన చేస్తున్న వ్యాపారాలు ఎలాంటి అవకతవకలు లేకుండా చట్టబద్ధంగా,నిజాయితీగా నడుపుతారని తెలిపారు.బీజేపీస్వార్ధ రాజకీయాల కోసం ఎన్నికల లబ్ధికోసం భువనగిరి శాసనసభ్యులు పైళ్ళ శేఖర్ రెడ్డి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మరి జనార్దన్ రెడ్డి ఆఫీసులపై వ్యాపార సంస్థలపై , ఇండ్లపై దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయాలనుకోవడం బీజేపీ అవివేకం అన్నారు. బీజేపీ ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాష్ట్రంలో ప్రజాదరణ పొందలేక పోతుందన్నారని తెలిపారు. ప్రజలను తప్పుదోవారి పట్టించడానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎంపీల ఇండ్లపై కేంద్ర ప్రభుత్వం ఐటి దాడులు చేయిస్తూ అధికారం దుర్వినియోగానికి పాల్పడుతుందన్నారు. ఎవరితో ఎన్ని దాడులు చేయించినా బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పైళ్ళ శేఖర్ రెడ్డి,మరి జనార్దన్ రెడ్డి,కొత్త ప్రభాకర్ రెడ్డి కడిగిన ముత్యంలా బయటకు వస్తారని జోస్యం చెప్పారు. ఈ సమావేశంలోజిల్లా గ్రంథాలయ చైర్మెన్ జడల అమరేందర్ గౌడ్,రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు కొలుపుల అమరేందర్,మున్సిపల్ చైర్మెన్ ఎడబోయిన ఆంజనేయులు,మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మెన్ పరమేశ్వర్ రెడ్డి,వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య,టౌన్స్,మండలఅధ్యక్షులు కిరణ్ కుమార్, జనగాం పాండు పాల్గొన్నారు.

12వ తేదీనే చేరుకున్న పుస్తకాలు యూనిఫాం

- 20 వరకు ఇవ్వొద్దని ఆదేశం

నవతెలంగాణ-భువనగిరి

ఇదేమి విచిత్రమో గాని విద్యార్థులకు సకాలంలో పుస్తకాలు విద్యాలయాలకు చేర్చామని గొప్పలు చెప్పుకున్న ప్రభుత్వం ఆ పుస్తకాలను యూనిఫామ్స్ ను ఈ నెల 20వ తేదీన విద్యా దినోత్సవం వరకు నిలిపివేయాలని మౌఖిక ఆదేశాలు జారీ చేసినట్టు తెలిసింది. విద్యార్థులు పాఠశాలకు వస్తున్న ఇవ్వడానికి ప్రభుత్వ ఆదేశాలు అడ్డు వస్తుండడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలోని విద్యాలయాల ఉపాధ్యాయులు వాటిని అందజేయడం లేదు. పుస్తకాలు లేకపోవడంతో వారు విద్యా బోధన చేయడం లేదు. 8 రోజులపాటు పిల్లలు ఆడుతూ పాడుతూ ఉండవలసిందేనా ప్రచారం నిమిత్తమే నిలిపివేశారు. ఈనెల 19వ తేదీ వరకు దశాబ్ది ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా నడుస్తుండడతో ఆ తదుపరి 20వ తేదీ నాయకుల చేత ఇవి అందించడానికి ప్రయత్నిస్తున్నట్లు సమాచారం. ప్రైవేటు పాఠశాలలు ఇప్పటికే విద్యాబోధన చేస్తున్నాయి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు దీంతో వెనుకబడే అవకాశం ఉంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో అంతంత మాత్రంగా కొనసాగుతున్న చదువులు మరింత వెనుకబడే అవకాశం ఉంది. పాలకులు ఇప్పటికైనా వెంటనే పుస్తకాలు యూనిఫామ్స్ అందించే విధంగా కృషి చేయాలని పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

బాధిత రైతులను పరామర్శించిన ఎంపీ

నవ తెలంగాణ- భువనగిరి రూరల్



జిల్లాకేంద్రంలో బుధవారం త్రిబుల్ ఆర్ జైలుకు వెళ్లివచ్చిన రైతులను బుదవారం భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరామర్శించి, మాట్లాడారు. డీసీపీ వెంటనే రాయగిరి రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్‌చేశారు. ప్రభుత్వం చెప్పినట్లు డీసీపీ మాట్లాడడం కరెక్ట్ కాదనారు. అధికార పార్టీ నాయకులు రేపటి నుంచి ఈ ప్రాంతంలో ఎలా తిరుగుతారో చూస్తానని అన్నారు. పోలీసులు అధికారులరా ప్రభుత్వం మాటలు విన్నకండి..కేసీఆర్ ప్రభుత్వం ఉండేది ఇంకా ఆరునెలల మాత్రమే అని జోస్యం చెప్పారు. డీసీపీ స్టేట్మెంట్ విత్ డ్రా చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్, పల్లెర్ల యాదగిరి, అవిశెట్టి పాండు యాదవ్, నాయకులు పిట్టల బాలరాజు, ఎలిమినేటి కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పోశారు.. ఇరుపక్కల మట్టి పోయడం మరిచారు



నవతెలంగాణ -ఆలేరురూరల్

మండలంలోని మందనపల్లి గ్రామంలో మూడు నెలల క్రితం రూ.15 లక్షలతో సీసీ రోడ్డును నిర్మించారు.కానీ రోడ్డుకు ఇరుపక్కల మట్టి పోయడం కాంట్రాక్టర్ మరిచారు. నిత్యం ఈ రోడ్డు వెంబడి వాహనాలు అత్యధికంగా వెళుతూ ఉంటాయి. మట్టి పోయకపోవడంతో ప్రజలకు ,వాహన దారులకు ఈ రోడ్డు ఇబ్బందిగా మారింది. ఈ విషయంపై గ్రామ యువకులు కొన్ని రోజులుగా సర్పంచికి విన్నవిం చినా ఫలితం లేదు. గ్రామ ఉపసర్పంచ్ ను అడగగా రోడ్డు పోసిన కాంట్రాక్టర్ కు ఫోన్ చేసి అడగమని సమాధానం ఇచ్చారు .ఈ విషయంపై ఇంకా ఎవరికి చెప్పాలి అని సందిగ్ధంలో యువకులు ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సీసీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోసి ప్రజల అవస్థలు తీర్చాలి.

ప్రయాణం చేయాలంటే ఇబ్బందిగా ఉంది.



కుర్రి నరేందర్. గ్రామస్తుడు

సీసీ రోడ్డు వెంబడి వెళ్లి వేరే దారి వెళ్లాలంటే సీసీరోడ్డు ఎక్కాలి కానీ మట్టి లేకపోవడంతో చుట్టూ తిరిగే కొత్త సీసీ రోడ్డు ఎక్కవలసిన పరిస్థితి ఉంది. వెంటనే రోడ్డుకు ఇరువైపులా మట్టి పోస్తే ప్రయాణం సాఫీగా సాగుతుంది.

ప్రజా ప్రతినిధులు అధికారులు పట్టించుకోవడం లేదు.



పూర్మ భాస్కర్ గ్రామస్తుడు

మూడు నెలల నుండి సీసీ రోడ్డుకు ఇరువైపులా మట్టి పోయాలని గ్రామ సర్పంచ్ కు ఉపసర్పంచ్ కు సమాచారం ఇచ్చినప్పటికీ పట్టించుకోవడం లేదు, సీసీ రోడ్డు వేసిన కాంట్రాక్టర్‌ను అడగమని సమాధానం చెబుతున్నారు ఇప్పటికైనా పై అధికారులు స్పందించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డుకు ఇరు పక్కల మట్టి పోయించాలి.

అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల అధికారులు అన్ని చర్యలూ తీసుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ -భువనగిరి రూరల్



త్వరలో రాష్ట్రంలో జరిగే అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు సన్నద్ధత కార్యక్రమాలను పూర్తిచేసే అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఆదేశించారు. బుధవారం ఆయన డీజీపీ అంజని కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్లు, జిల్లా పోలీసు అధికారులతో అసెంబ్లీ ఎన్నికల సన్నద్ధత అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించేలా పకడ్బందీగా రెండో విడత ఓటరూ జాబితా రూపకల్పన కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తుల ప్రస్తుత స్థితిగతులపై నివేదిక తయారు చేయాలని సూచించారు. పోలీసు డైరెక్టర్ జనరల్ అంజనీ కుమార్ మాట్లాడుతూ రాబోయే అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో పకడ్బందీ బందోబస్తు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించుకోవాలని, పక్కా ప్రణాళికతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధం కావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, జిల్లా అడిషనల్ కలెక్టరేట్ డి శ్రీనివాస్ రెడ్డి, ఏసిపి నర్సిరెడ్డి, ఇన్చార్జి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ సురేష్ పాల్గొన్నారు.



ఉత్తమ సేవకురాలిగా ఆశా కార్యకర్త వాణి

ఆలేరుటౌన్:ఆలేరు పట్టణంలోని ఆశా కార్యకర్త మాదాసు వాణిని ఉత్తమ సేవకురాలుగా గుర్తిస్తూ మండల కేంద్రంలో బుధవారం సోమిరెడ్డి గార్డెన్ ఆవరణలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య, ఏహెచ్‌సీ, పీహెచ్‌సీ వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.